

# కన్నుల పండువగా ఆకుతోట వారి వివాహ వేడుక

**ఆత్మీయులు, అతిరథమహారథుల రాకతో మురిసిన కళ్యాణ వేదిక**

ఖమ్మం ప్రభాత వార్త:

2వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 18, నవంబర్ 2025 | 16 పేజీలు




**పచ్చి ధాన్యం పేరిట పచ్చి మోసం**

**వ్యాపారం పేరుతో దోపిడి దారులు**

**అంతా జీరో దందానే..**

**అందిన కాడికి దండుకోవడమే**

**క్వింటాకు 500ల పైనే**

**సంచి పేరుతో కేజి తరుగు**

**పేరుకే మార్కెటింగ్ శాఖ కార్యాలయం**

**నిద్రావస్థలో అధికారులు..**

## అన్నదాతల కష్టం..

# దళారుల పాలు

2వ పేజీలో...

ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా పత్తి దాన్యం దిగుబడులు అంత ఆశాజనకంగా లేకపోవడంతో అందోళనకు గురైన రైతాంగానికి పండిన కొద్దో గొప్పో పంటను మార్కెట్ లో అమ్ముకుందామంటే సీజన్ ప్రాంరంభం అయ్యి నెలరోజులు కావస్తున్న అనుకున్న సమయానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు..పత్తి పంటను అమ్ము కుందామంటే మార్కెటింగ్ సౌఖర్యం స్థానికంగా లేకపోవడంతో ఇదే అదునుగా భావించిన దళారులు ఏజన్సీ ప్రాంతంపై కన్నేసారు.పంట చేతికొచ్చిన దశలో రంగ ప్రవేశం చేసి దాన్యం పత్తి కొనుగోలు పేరిట భారీ మోసాలకు పాల్పడుతున్నారు.

చర్ల, (ప్రభాతవార్త) :మట్టి మాఫియాను చూసాం ఇసుక మాఫియా గురించి విన్నాం ఏజన్సీలో మారో మాఫియా పడగవిప్పించి ఈ మాఫియా గురించి పెద్దగా బహిర్గతం కాలేదంటే అమాయక రైతులనే అసరా చేసుకొని జరిగే చీకటి వ్యాపారం. ఇది కేవలం వ్యవసాయ సీజన్ ప్రారంభం అయ్యిందంటే ఎక్కడ నుంచి వస్తారో ఎలా వస్తారో తెలియదు కాని ఏజన్సీ ప్రాంతంలోని అమాయక ఆది వాసీ మధ్య తరగతి రైంతాంగాన్ని నిండా ముంచుతున్నారు.దాన్యం పత్తి కొను గోలు పేరిట జరిగే భారీ మోసాలకు అన్నదాతలు బలౌతున్నారు.ధరలో తేడా ఖాంటాలో వ్యత్యాసం చూపించి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట అంతా దాలారీ వ్యాపారుల దోపిడికి గురౌతుంటే దోపిడీ దారులను కట్టడి చేయాల్సిన వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు అమ్యామ్యాల మత్తులో చూసిచూడనట్లు వ్యవహరిస్తుం డటంతో రైతుల ఆరుగాల కష్టం కన్నీటిపాలౌతుంది..



## అసమానతలు లేని విద్యావిధానం కోసం

# పోరాడాలి

**ప్రభుత్వ విద్యా రంగం నిర్వీర్యం**

**చాప కింద నీరులా మతతత్వం భావాలు**

**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**



2వ పేజీలో...

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17:**

దేశంలో అసమానతలు లేని విద్యావిధానం కోసం విద్యార్థులు పోరాడాలని ఇల్లందు ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు.అయన సోమవారం మణుగూరులోని కిన్నెర కళ్యాణ మండపం లో నిర్వహించిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 23వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విద్యారంగంలో నూతన విద్యా విధానం పేరుతో మతతత్వ భావాల్ని చాప కింద నీరులా వ్యాప్తి చేస్తోందని అన్నారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో భగత్ సింగ్, అంబేద్కర్, గాంధీజీ వంటి జాతీయ నాయకుల చరిత్రలను, శాస్త్రీయతను పెంపొందించే అంశాలు డార్విన్ జీవ పరిణామ క్రమ సిద్ధాంతం తొలగిస్తున్నారనీ అన్నారు. మొఘలుల చరిత్రను పాఠ్యాంశాల్లోంచి తొలగించి చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ దేశ జాతీయ ఉద్యమానికి సంబంధంలేని సావర్కర్

# లంచాల మత్తులో ఇల్లందు అధికారులు



2వ పేజీలో...

**ఏసీబీ వలలో ముగ్గురు**

**రూ.30 వేల లంచం కేసులో డీటీ తోపాటు మరో ఇద్దరు**

**స్టాక్ లోపం పేరుతో లంచం డిమాండ్ చేసారని డీలర్ ఫిర్యాదు**

**జగదాంబ సెంటర్‌లో ఏసీబీ వల - రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన డీలర్ల సంఘం అధ్యక్షుడు, అధికారులు**

**2011లో కూడా ఇలాంటి కేసులో చిక్కిన డీటీ యాకూబ్ పాషా**

**లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064కి ఫిర్యాదు చేయండి : ఏసీబీ డిఎస్పీ రమేష్ విజ్ఞప్తి**

ఇల్లందు, నవంబర్ 17
ప్రభాతవార్త:

ఇల్లందులో డీలర్ల సంఘం అధ్య క్షుడు, రెవిన్యూ అధికారులు లంచం వ్యవహారానికి సంబంధించిన కేసులో

## పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలించిన

# ఆనకట్ట భద్రతా నిపుణుల టీం

**ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు వెల్లడి**

కూసుమంచి, నవంబర్ 17
(ప్రభాతవార్త) :

పాలేరు రిజర్వాయర్ ఆనకట్టను, క్రస్ట్ గేట్లను, డ్యాంను నేషనల్ డ్యాం



15వ పేజీలో...

## అన్నదాతల కష్టం " దళారుల పాలు "

**(మొదటి పేజీ తరువాయి..)**

**ధాన్యం వ్యాపారం పేరిట దోపిడి దారులు**

ధాన్యం వ్యాపారం పేరిట దోపిడి వ్యవస్థ ఏజన్సీలో పెట్రేగి పోతుంది.సీజన్ ప్రారంభం అవ్వడంతో రైతుల వద్దకు నేరుగా వెళ్లి తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను దగాకు గురిచేస్తున్నారు.

**ధరతో ధగా...**

ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం క్వింటా ధాన్యం (సన్న) రకానికి 2389, కామన్ గ్రేడ్ (లావులు) 2369 రూపాలుగా నిర్ణయించింది.అయితే బహిరంగ మార్కెట్ ప్రభుత్వ మద్దతు ధరకు దళారుల ధరకి తీవ్ర వ్యత్యాసం కనబడుతుంది.క్వింటాకు 5 వందల రూపాయల నుండి ఆరువందల రూపాయల తేడాతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.

**పచ్చి ధాన్యం పేరిట పచ్చిమోసం**

రైతులు పండించిన పంట ( పచ్చి ) ధాన్యం పేరిట దాళారులు కొనుగోలు చేపట్టారు.అయితే సాధారణ రకం 1001 ధాన్యాన్ని 75 కేజీల బస్తా 11 నుండి 12 వందలకు సన్నాలు బిపిడి రకం 12నుండి13 వందలకు కొనుగోలు చేస్తున్నారు.. పచ్చి వడ్లను ఆరబెడితే క్వింటాకు 5 నుండి 6 కేజీల తరుగు వస్తుందని వ్యాపారులే అంటున్నారు.అలా అయితే లావులు ( 1001) రకానికి క్వింటా 14 వందల రూపాయలు గ్రేడ్ 1 బిపిటి ) రకానికి 16 వందల రూపాయలకు కొనుగోలు చేస్తు న్నారు.ఇదే మని అడిగితే ముఠా ఖర్చు లారీ కిరాయి అంటున్నారు.లారీ కిరాయి ముఠా ఖర్చుకు రెండు వందల రూపాయలు తీసినా ప్రభుత్వ మద్దతు ధరకు దళారుల ధరకు క్వింటాకు 4 వందల నుండి 5 వందల రూపాయల వ్యత్యాసం కనబడుతుంది.

**సంచి పేరుతో కేజి తరుగు**

ధాన్యం కాటా పెట్టే మైకా సంచి 100 గ్రాములు ఉంటుందో లేదో తెలియదు కానీ సంచి బరువు పేరిట కేజి ధాన్యాన్ని రైతుల దగ్గర నుండి దోచేస్తున్నారు.సంచి బరువు అంత ఉండదు కదా అని రైతులు ప్రశ్నిస్తే అలా ఇష్టం అయితేనే ధాన్యాన్ని కొంటాము లేదంటే మీ ధాన్యం కొనం భీష్మిస్తున్నారని రైతులు వాపోతున్నారు.చేసిది ఏం లేక కొనుగోలు కేంద్రాలు సమయానికి తెరవక పంట పాడుఅవుతుందేమో అని అమ్మేస్తున్నారు.

**అంతా జీరో దందానే...**

ఏజన్సీ ప్రాంతలో ధాన్యం పత్తి కొనుగోలు చేసే వ్యాపారులకు ఎటువంటి లైసెన్స్ లేవు.లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహించ కూడదనే నిబంధనలు ఉన్నా అవేమి పట్టించుకోకుండా ఎంచక్కా జీరో వ్యాపారం చేస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్నారు.ప్రతి ఏడాది ధాన్యం పత్తి కొనుగోలు పేరిట ఏజన్సీ ప్రాంతంలో సాగే జీరో వ్యాపారాన్ని కట్టడి చేయాల్సిన వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిద్రా వ్యవస్థలో ఉందా లేక దళారి వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి అటువైపు కన్నెత్తి చూడటం లేదా..? అనేది ప్రశ్నార్థకం..

**మార్కెటింగ్ శాఖ దృష్టి సారించాలి**

ఆరుగాలం చమటోడ్చి పండిన కొద్ధో గొప్పో పంట దాళారుల పాలుకాకుండా రైతుకు ఖనీస మద్దతు ధర వచ్చేలా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల ఇలాకాలో దళారుల దోపిడి కట్టడి చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అసమానతలు లేని విద్యావిధానం కోసం పోరాడాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

హెగ్డే వార్ ల చరిత్రలను పాఠ్యపుస్తకాలలో పొందుపరుస్తున్నారని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ఈ దేశానికి ప్రమాదకరమని, వారి భావాజాలం మొత్తం దేశానికే అత్యంత ప్రమాదకరమైనదనీ అన్నారు. సంపన్న వర్గాలకు, అట్టడుగు వర్గాలకు ఒకే రకమైన విద్య అందాలని, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా అది సాధ్యపడుతుందని, ప్రైవేటు విద్యాసంస్థలతో అంతరాలు మరింత పెరిగిపోతాయని ఆయన అన్నారు. పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన 9000 కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయనీ, సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మోటిక్ చార్జీలు, డైట్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. మహాసభ పలు అంశాలపై తీర్మానాలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని,రాష్ట్రంలో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలని, పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ డిగ్రీ కళాశాలల్లో, యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, తగు బడ్జెట్ కేటాయించాలని కోరారు. తొలుత ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు మహాసభల జయప్రదానికై భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆ తర్వాత పిడిఎస్ యూ సీనియర్ నాయకులు బానోత్ నరేందర్ జెండాను ఆవిష్కరించారు. అరుణోదయ కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి, సభలో సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ,తరుణ్,స్పందన, జార్జి, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లంచం మత్తులో ఇల్లందు అధికారులు

**ఇల్లందు, నవంబర్ 17 ప్రభాతవార్త:**

ఇల్లందులో డీలర్ల సంఘం అధ్యక్షుడు, రెవిన్యూ అధికారులు లంచం వ్యవహారానికి సంబంధించిన కేసులో అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) చేతిలో చిక్కిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే సివిల్ సప్లై డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న డిప్యూటీ తహసిల్దార్ మొహమ్మద్ యాకూబ్ పాషా, ఈపాస్ టెక్నికల్ అసిస్టెంట్ ఏ. విజయ్, రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరీష్ లు రేషన్ డీలర్ నుండి రూ.30,000 లంచం స్వీకరించే క్రమంలో రెడ్హ్యాండెడ్గా అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ వివరించారు.ఒక రేషన్ షాపులో స్టాక్ తక్కువగా ఉన్నట్లు పేర్కొంటూ నగదు డిమాండ్ చేశారన్న ఆరోపణల నేపథ్యములో డీలర్ ఏసీబీని సంప్రదించినట్లు తెలుస్తోంది. అందిన ఫిర్యాదు ఆధారంగా సోమవారం ఉదయం జగదాంబ సెంటర్లోని ఒక మొబైల్ దుకాణం వద్ద ఏర్పాటు చేసిన ట్రాప్లో శబరీష్ డబ్బులు స్వీకరించే సమయంలో అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో జరిగిన ప్రారంభ విచారణలో మిగతా ఇద్దరి పాత్రపై కూడా ఏసీబీ దృష్టి సారించింది.ఏసీబీ డీఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం, గతంలోనూ డీటీ యాకూబ్ పాషా 2011లో జరిగిన ఒక అవినీతి కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న విషయం వెలుగులోకి వచ్చింది.

ప్రస్తుతం కూడా ఆయనపై అనేక ఫిర్యాదులు నమోదైనట్లు, రేషన్ షాప్ తనిఖీల పేరుతో డీలర్ల నుంచి అనుచితంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు.లంచం డిమాండ్ లేదా వేధింపులకు గురైనవారు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 ను సంప్రదించాలని డిఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు దారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కన్నుల పండువగా ఆకుతోట వారి వివాహ వేడుక



లీడర్ వద్దిరాజు రవిచంద్రవిజయలక్ష్మీ , సమాచార హక్కు రాష్ట్ర కమిషనర్ పివి శ్రీనివాసరావు సృజన దంపతులు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సోదరుడు వద్దిరాజు కిషన్, డాక్టర్ వెంకట్, డాక్టర్ గంగుల గంగాభవాని, శ్రీ కవిత విద్యాసంస్థల చైర్మన్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ విజయలక్ష్మి దృ, యువ పారిశ్రామికవేత్త మోనిస్ శ్రీ కవిత, ముదిగొండ మాజీ జడ్పిటిసి సభ్యులు పసుపులేటి దేవేందర్, మాజీ ఎంపీపీ లక్ష్మి దృ, జిల్లా ప్రముఖులు ఆకుల గాంధీ, నల్లమల వెంకటేశ్వరావు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ ఉన రఘు , ప్రముఖులు సుధీర్ సార్, టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, టెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, రాష్ట్ర నాయకులు రమేష్ హజారే ( మాజీ సీఎం !!సిపిఆర్వో), యోగానంద్ (యోగి ), నవీన్, మేకల కళ్యాణ్ చక్రవర్తి, జేఎన్టీయూ సీనియర్ ప్రొఫెసర్ సాగర్, ప్రముఖ పాత్రికేయులు, పలువురు రాజకీయ నేతలు, విద్యావేత్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆకుతోట వారి వివాహ రిసెప్షన్ వేడుక, ఖమ్మం ఎస్.ఆర్ గార్డెన్ లో నేటి సోమవారం సాయంత్రం జరిగింది.

## కన్నుల పండువగా నందీశ్వరుడి అభిషేకం

**-చివరి సోమవారం భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**-మహోత్తర ఘట్టాన్ని వీక్షిస్తూ తరించిన భక్తజనం..**

**-ప్రవచనాలు వల్లించిన బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి**

**మహదేవపూర్, నవంబర్ 17, ప్రభాతవార్త**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం సోమవారం కార్తీక బహుళ త్రయోదశి సందర్భంగా శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో నందీశ్వరుడికి అభిషేకం కార్యక్రమాన్ని ఆలయ అధికారులు, అర్చకులు కన్నుల పండువగ నిర్వహించారు. మహోత్తర కార్యక్రమానికి ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనాలు వల్లించారు. నందీశ్వరునికి విశేష ద్రవ్యాభిషేకం, పాలు, గంధం, పసుపు, కుంకుమలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్తర ఘట్టాన్ని వీక్షి స్తూ ఆధ్యాత్మిక పరవశంతో భక్తులు తరించారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో కాళేశ్వర క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. పవిత్రమైన కార్తీక సోమవారం రోజున శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులు త్రివేణి సంగమ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనామృతం అందించారు. ఆయన ప్రవచనాలను వినేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్తీక మాసం యొక్క ప్రాముఖ్యతను, శివారాధన





విశిష్టతను ఆయన తన ఉపన్యాసాలతో భక్తులకు వివరించారు. భక్తులలో భక్తి భావాన్ని ఆయన ప్రవచనాలు మరింత పెంపొందించాయి. కార్తీక చివరి సోమవారం కావడంతో భక్తులు గోదావరి మాతకు మొక్కులు చెల్లించి దీపాలను వదిలారు. ఆలయంలోని ఉసిరి చెట్టు వద్ద ప్రదక్షి ణలు చేసి, ముగ్గులు వేసి, లక్ష వత్తులు వెలిగించారు. శ్రీ సుభానందదేవి(పార్వతి అమ్మవారు) ఆలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అర్చకులకు దీపదానాలు చేశారు. ఆలయానికి వివిధ పూజలు, ప్రసాదాల ద్వారా ఆలయానికి రూ.5,82,000/- ఆదాయం సమకూరినట్లు ఈఓ ఎస్.మహేష్ తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారం చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లా ప్రజావాణిలో 37 దరఖాస్తుల స్వీకరణ**

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**



ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పిస్తున్నారని, అట్టి దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా సత్వర పరిష్కారం కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించిన కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు అనేక రకాల సమస్యలను తెలియజేస్తున్న నేపథ్యంలో, స్వీకరించిన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రజావాణి వరకు జీరో పెండింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ప్రజావాణి అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి, దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షి స్తానని కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా, బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి దృ, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వేర్వేరు ప్రమాదాలలో నాలుగు పాడి గేదెలు మృతి నలుగురికి తీవ్ర గాయాలు

*చంద్రుగొండ ప్రభాతవార్త చంద్రుగొండ*

మండలంలోని సోమవారం తిప్పనపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన ఘటన చోటు చేసుకుంది. బాధితులు స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి చంద్రుగొండ మండలం ఇందిరా నగర్ కు చెందిన కొందరు వివాహ వేడుకలకు వెళ్లి తిరిగి ఆటోలో ఇంటికి వస్తున్న క్రమంలో తిప్పనపల్లి ప్రధాన సెంటర్లో ఆగి ఉన్న బొగ్గు టిప్పర్



ను వెనక నుండి ఆటో ఢీకొనగాఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న సయ్యద్ మై మూద్ ఎస్.కె యాకూబ్ పాషా తో పాటు మరికొందరికి గాయాలు కాగా క్షత గాత్రులను 108 వాహనంలో కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా....బొగ్గు టిప్పర్ ఢీకొని పాడి గేదలు నాలుగు మృతిచెందిన ఘటన సోమవారం వెలుగులోనికి వచ్చింది. బాధిత రైతు కథనం ప్రకారం వివరాలు తిప్పనపల్లి గ్రామానికి చెందిన కేలోత్ రాములు అనే రైతుకు చెందిన పాడి గేదెలు ఆదివారం అడవిలో కి మేతకు వెళ్లి సాయంత్రం తిరిగి రాలేదు సోమవారం తెల్లవారుజామున ఇంటికి వస్తుండగా గ్రామ శివారులోనే జాతీయ రహదారిపై సత్తుపల్లి నుండి కొత్తగూడెం బొగ్గులోడుతో వెళ్తున్న బొగ్గు టిప్పర్ అతివేగంగా గేదెలను ఢీకొనడంతో నాలుగు గేదెలు అక్కడకక్కడే మృతి చెందాయి వీటి విలువ సుమారు నాలుగు లక్షలకు పైగా ఉంటుందని బాధిత రైతు రాములు వాపోయాడు. టిప్పర్ డ్రైవర్ నిరక్ష్ యంల్ల వల్లే గేదెల మృతి చెందాయని రైతు ఆరోపించారు గేదెలే.. జీవనధారంగా జీవిస్తు రైతు రాములకు టిప్పర్ల యాజమాన్యం న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు...

### క్షతగాత్రు నీకి సేవలు అందించిన డాక్టర్ మట్ట...

*సత్తుపల్లి నవంబర్ 17 ప్రభాత వార్త*

ద్విచక్ర వాహనాన్ని ఆటోడీ కొట్టడంతో వానంపై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికులు 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం యంసూర్ మండలం భీమవరం గ్రామానికి చెందిన నడ్డి రవి సత్తుపల్లి వైపు నుండి స్వగ్రామం భీమవరం వెళుతుండగా అదే మండలం భీమవరం చెందిన ఆటో సత్తుపల్లి వైపు వస్తూ రేజర్ల గ్రామ సమీపం రాగానే మోటార్ సైకిల్ ను ఆటో ఢీకొట్టడంతో మోటార్ సైకిల్ పై వెళుతున్న నడ్డి రవికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నా, ప్రమాదంలో నడ్డి రవి కిఎడమకాలుచీలమండపాదం దగ్గర పూర్తిగా విరిగి పోగా, ఎడమ చేయి సైతం విరిగిపోయినట్లుగా ఉంది. అదే సమయంలో ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలనకు రేజర్ల వైపు వెళుతున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ సంఘటన వద్ద ఆగి వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చి ప్రత్యేక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ, పైలెట్ రాధాకృష్ణ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందిస్తూ సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించిచికిత్స అందిస్తున్నారు. 108 ఖమ్మం జిల్లా సర్వీస్ మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్ మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ స్వామి సిబ్బందిని అభినందించారు.



## పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 17 ప్రభాతవార్త:*

పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (పోక్సో స్పెషల్ జడ్జ్,అదనపు ఇంచార్జి) ఎస్. సరిత మంగళవారం తీర్పును వెల్లడించారు. చంద్రుగొండ మండలం,తిప్పనపల్లి గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన సయ్యద్ లాలూ అలియాస్ లాల్ మియాపై 2023 ఆగష్టు 6వ తేదీన అఘాయిత్యం చేయగా అట్టి విషయం పైన ఫిర్యాదు అందుకున్న చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పుడు స్టేషన్ హౌస్ అధికారిగా ఉన్న ఎం.రవి కేసు నమోదు చేశారు. విచారాణాధికారిగా వ్యవహరించిన కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారి షేక్ అబ్దుల్ రెహమాన్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ ను దాఖలు చేశారు.కోర్టులో 14 మంది సాక్షులను విచారించిన పిదప సయ్యద్ లాలు అలియాస్ లాల్ మియా పై నేరం రుజువు కాగా జీవిత ఖైదుతో పాటు పదివేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల ఒక సంవత్సరం సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మి ,కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి.రాఘవయ్య ,లైజన్ అధికారి ఎస్.వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) బి.లక్ష్మణ్ లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## చెల్లని చెక్కు కేసులో ఆరు నెలలు జైలు శిక్ష

*ఖమ్మం లీగల్, నవంబర్ 17 ప్రభాతవార్త:*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పక్షి మ గోదావరి జిల్లా నరసాపురం పట్టణానికి చెందిన చెల్లని చెక్కు కేసులో కోట్ల వెంకట రామా కుమార్ నిందితుని కి ఆరు నెలలు జైలు శిక్ష తో పాటు పిర్యాదికి నిందితుడు ఆరు లక్షల రుపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించాలని ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయాది కారి కాసరగడ్డ దీప సోమవారం తీర్పు చెప్పారు కేసు వివరాలు ఖమ్మం పట్టణంటేకులపల్లి చెందిన ఫిర్యాది సంకూరు రాము ఫిర్యాది వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం ఏప్రియల్ 20 వ తారీకు 2015 నాడు పది హెను లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదే రోజు ప్రాంసరీ నోటు నిందితుడు ఫిర్యాదుకి రాయించి ఇచ్చినాడు తరువాత ఫిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 23 నవంబర్ 2017నాడు పార్ట్ పేమెంట్ క్రింద ఆరు లక్షల రూపాయలకు చెక్కు నిందితుడు ఫిర్యాదుకి జారీ చేయగా అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితుని ఖాతాలో సరిపడా నగదు లేనందున తిరస్కరణకు గురి అయినది తరువాత ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారీ చేసి కోర్టులో ప్రేవేటు కేసు దాఖలు చేయగా కేసులోని సాక్షలను విచారించిన న్యాయాదికారి నెరం ఋజువు కావడంతో పై విదంగా శిక్ష విదిస్తు తీర్పు చేప్పారు.

## రోడ్డు ప్రమాదం గురైన ప్రదేశాన్ని సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అర్డర్

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

గత రాత్రి రఘునాథపాలెం మండలం, ఈర్లపూడి వైకుంఠధామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటన ప్రాంతాన్ని టౌన్ ఏసీపీ రమణమూర్తి తో కలసి అడిషనల్ డీసీపీ లా !!అర్డర్ ప్రసాద్ రావు సందర్శించి విచారణ జరిపారు.కొణిజర్ల మండలం ఉప్పలచలక కు పత్తి తీసేందుకు కూలీ పనులకు వచ్చినతిరుమలాయపాలెం మండలం చంద్రుతండా గ్రామానికి చెందిన ఎనిమిది మంది కూలీలు పనులు ముగించుకొని రెండు ఆటోలలో తిరిగి వెళుతున్న క్రమంలో ఆదివారం రాత్రి రఘునాథపాలెం మండలం, ఈర్లపూడి వైకుంఠధామం వద్ద రోడ్డుపైకి గేదెలు అడ్డు రావడంతో ఆటోలు ప్రమాదానికి గురై అదుపుతప్పి పల్టీ కొట్టడంతో గాయాలైన కూలీలను ప్రభుత్వ హాస్పటల్ తరలించారు. తీవ్ర గాయాలు అయిన బోడ నాగమ్మ (44) అనే మహిళ మృతి చెందారు.






## పాఠశాల నుంచి

## పారిపోయిన విద్యార్థినులు... ములుగు లో ప్రత్యక్షం..

*పాల్వంచ క్రైమ్, నవంబర్ 17 ప్రభాతవార్త:*

హాస్టల్ లో ఉంది చదువుకోవడం ఇష్టం లేక ఓ విద్యార్థిని, తనకు తోడుగా మరో విద్యార్థిని వెంటపెట్టుకొని వెళ్ళిపోయినా సంఘటన సోమవారం చోటుచేసుకుంది. పాత పాల్వంచ లో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న గండికోట సంజన, చంద్ర భావజ్ఞ విద్యార్థినిలు సోమవారం తెల్లవారుజామున పాఠశాల నుంచి పారిపోయారు. అటు తరువాత పాల్వంచకు చెందిన చంద్ర భావజ్ఞ తండ్రి రవి కొత్తగూడెం చెందిన, గండికోట సంజన తల్లి భవాని ఆరా తీయగా సంజన తండ్రి పెద్దిరాజు ములుగులో ఉంటున్నారని, అక్కడికి చేరుకున్నదని తెలియడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న బావనకు ఇక్కడ చదవటం ఇష్టం లేక ఇక్కడ నుంచి పారిపోవాలని నిర్ణయించుకుంది. తనతో పాటు చదువుతున్న చంద్ర భావజ్ఞ నను తోడుగా తీసుకుపోవాలని అనుకుంది. అనుకున్నదే తడువుగాపాఠశాలలో లెటర్ రాసి పెట్టి సోమవారం తెల్లవారు జామున 3 గంటలకు గురుకుల పాఠశాల గేటు పక్కనున్న సందులో నుంచి ఇద్దరూ బయటకు వచ్చేశారు. పాఠశాల నుంచి నడుచుకుంటూ నవభారత్ సెంటర్కు పోయి అక్కడ ఆటో ఎక్కి కొత్తగూడెం రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. సోమవారం ఉదయం 6 గంటలకు ఉన్న సింగరేణి ఎక్స్ప్రెస్ ని ఎక్కి వరంగల్ లో దిగారు. అక్కడి నుంచి బస్సులో భావన తండ్రి పెద్దిరాజు ఉండే ములుగు చేరుకున్నారు. వీరిద్దరు పారిపోయిన విషయం కొత్తగూడెంలో ఉండే సంజన తల్లి భవానికి తెలిసి వెంటనే పాల్వంచ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ములుగు లో ఉండే తన భర్తకు ఫోన్ చేయగా అక్కడికి ఇంకా రాలేదని తెలిపాడు... దీంతో కంగారుపడి ములుగు లో ఉన్న పెద్దిరాజు కూడా ఆ ప్రాంతంలో గాలిస్తుండగా ఈ లోపు ఆ చిన్నారులు ఇద్దరు ములుగు చేరుకున్నారు.

## బొడ్డు లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

*కామేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గోవింద్రాల బంజర గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్షీ ్మనారాయణ,మాజీ ఎంపీటీసీ సునీత లక్షీ ్మనారాయణ కు టుంబాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం పరామర్శించారు.లక్షీ ్మనారాయణ మాతృమూర్తి బొడ్డు స క్కుబాయి మృతి చెందడంతో వారి కు టుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భం గా సక్కుబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్,మండల కాంగ్రెస్ నాయకులు ఎల్లమద్ది నరసింహా రావు,గుగులోతు చింటూ,నరసింహచా రి,గంగారపు నాగేశ్వరరావు,ఇమామ్ బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు.




### కిరాయికి దుకాణములు

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా వ్యవసాయ మార్కెట్ కమిటి, బూర్గంపహాడ్ కాంపౌండ్ వాలుకు ఆసుకోని బయట రెండు దుకాణములు ఖాళీగా కలవు.

అట్టి దుకాణముల సైజు

38.31 X 10.7639 412.37 Sft

ఇట్టి దుకాణములు కిరాయికి కావలసిన వారు సంప్రదించవలసిన

**ఫోన్ నెం : 7330733389**

**శారద**

ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటి, బూర్గంపహాడ్

## హలో కామ్రేడ్ చలో ఖమ్మం

**- ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి: సిపిఐ నాయకులు**




సారపాక ,నవంబర్ 18 ,ప్రభాతవార్త:
హలో కామ్రేడ్ చలో ఖమ్మం డిసెంబర్ 26వ తేదీన జరిగే సిపిఐ పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు పేరాల శ్రీనివాసరావు అలవాల సీతారామరెడ్డి పిలుపునిచ్చారు. సారపాక లోని పార్టీ కార్యాలయంలో పాండవుల బిక్షం అధ్యక్షతన సోమవారం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వాడు మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు 5 లక్షల జన సమీకరణ 45 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంకుశ నిజాంనుగతించటానికి జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడువేల గ్రామాల విముక్తి పది లక్షల ఎకరాల భూమి పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయకరణ అనేక సంస్కరణలు చేసి పోరాటాల ద్వారా దేశంలో అనేక కార్మిక సంక్షేమ చట్టాలను సాధించింది కమ్యూనిస్టు పార్టీ అని ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి ఎరుపెక్కిన ఎర్ర జెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి సబ్బా నాగేశ్వరావు ,ఏటిసి అధ్యక్షులు ఎండి సాజిద్, సిద్దార్ధు సుబ్బారెడ్డి వర్ల వెంకటేశ్వర్లు మల్సూర్ ,భూక్యా శ్రీను, బద్రు, తదితరులు హాజరయ్యారు .

## కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఎల్ఏ వెంకట్రావు**



చర్ల,నవంబర్ 17,( ప్రభాతవార్త ) :
దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు అన్నారు.సోమవారం చర్ల మండలంలోని సత్యనారాయణ పురం కుదునూరు మేడువాయి చర్ల ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు దాన్యం అమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ శ్రీనివాసరావు ఎంపిడివో ఈదయ్య ఏపిఎం లక్ష్మీ మ్మ దుర్గా సొసైటీ చైర్మన్లు పరుచూరి రవికుమార్ వాసురాజు ఏవో లావణ్య ఏఈవో అఫ్రీది కాంగ్రెస్ నాయకుకు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీపాలు వెలిగించే క్రమంలో అగ్నిప్రమాదం..

**- నీళ్లు అనుకొని టిన్నర్ చల్లుకోవడంతో చెలరేగిన మంటలు**
**- ఇద్దరు మహిళా భక్తులకు తీవ్ర కాలిన గాయాలు**
**- దుమ్ముగూడెం మండలం నరసాపురంలోనున్న చిన్న అరుణాచల క్షేత్రంలో జరిగిన సంఘటన**




దుమ్ముగూడెం ప్రభాతవార్త:
దేవాలయంలోని దీపాలు వెలిగించే క్రమంలో దీపం చుట్టూ నీళ్ల జల్లి తలపై జల్లుకునే క్రమంలో నీళ్లకు బదులు పక్కనే ఉన్న టిన్నర్ ను జల్లుకునే క్రమంలో మంటలు చెలరేగి ఇద్దరు మహిళా భక్తులకు తీవ్ర గాయాలు అయిన సంఘటన దుమ్ముగూడెం మండలం లోని నరసాపురం గ్రామంలోనున్న చిన్న అరుణాచల క్షేత్రంలో సోమవారం సాయంత్రం జరిగింది.. వివరాల్లోకెళ్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూనవరం నుండి కొందరు భక్తులు దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్రానికి దైవదర్శనానికి వచ్చారు స్వామివారి దర్శనం అనంతరం దేవాలయం ప్రాంగణంలో ప్రక్కనే ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణుడికి పూజలు చేసే క్రమంలో దీపాలు వెలిగించారు దీపం చుట్టూ నీళ్లు చల్లుకొనుటకు నీళ్ల కోసం వెతకగా శ్రీకృష్ణ దేవాలయం లో ప్రక్కనే ఇటీవల దేవాలయానికి రంగులు వేసి మిగిలిన పెయింట్లు టిన్నర్లను ఆలయ సిబ్బంది పక్కన పెట్టారు బాటిల్ లో ఉన్న టిన్నర్ ను చూసి నీళ్లు అనుకొని బాటిల్ ని ఓపెన్ చేసి దీపం చుట్టి చల్లి భక్తులు తలపై జల్లుకునే ప్రయత్నం చేయగా ప్రమాదవశాత్తు టిన్నర్ దీపంలో పడి మంటలు చెలరేగాయి అట్టి మంటలు ఒక భక్తురాలు చీరకు అంటుకోగా చీరకు ఉన్న మంటలు ఆర్పే ప్రయత్నంలో బాటిల్లో ఉన్న టిన్నర్ ను చీర పైకి చల్లగా మంటలు మరింత చెలరేగాయి దీంతో అక్కడే ఉన్న భక్తురాలు కృష్ణవేణి ఈశ్వరమ్మ లకు తీవ్ర కాలిన గాయాలయ్యాయి వెంటనే ఆలయ సిబ్బంది క్షతగాత్రులను సమీపంలో ఉన్న నరసాపురం పి హెచ్ సి కి తరలించారు అక్కడ ప్రాథమిక చికిత్సలు నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు ఏరియా ఆసుపత్రిలో వారిద్దరూ చికిత్స పొందుతున్నారు గాయపడిన వారిలో కృష్ణవేణి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసిందిమరో భక్తురాలు ఈశ్వరమ్మకు వీపు భాగంలో కాలిన గాయాలు అవ్వగా ప్రస్తుతము ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది

## అరులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొర్స చిలకమ్మ**




దుమ్ముగూడెం ప్రభాతవార్త:
దుమ్ముగూడెం మండలంలో చిన్న నల్లబల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలకు వీధిలైట్లు. నరులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొర్స చిలకమ్మ మాట్లాడుతూ మంగువా మంగువాయి బాడవ గ్రామానికి గత కొద్ది రోజుల నుండి వీధిలైట్లు వెలగట్లేదని వెంటనే వీధిలైట్లు వేయాలని అరులైన వారందరికీ మంజూరు చేయాలని అంతర్గత రోడ్లు సమస్యను పరిష్కారం చేయాలని. ఇప్పటివరకు గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేదని వెంటనే పాఠశాల మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లో ప్రతి ఇంటికి వెయ్యాలని అరులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయలేదు లేదంటే రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరిక చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు స్థానిక మాజీ సర్పంచ్ మీడియం జయ, కల్లూరి శ్రీను, పోడియం రాధా, జంపన్న, నాగరాజు, రాధా కృష్ణమూర్తి, మొగిలి, రాజేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## గౌరారం పైదిగూడెం బస్ రోడ్డును పరిశీలించిన భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్



దుమ్ముగూడెం ప్రభాతవార్త:
సోమవారం గౌరారం పైదిగూడెం బస్ రోడ్డును భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ పి.జంగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భద్రాచలం నుంచి పైదిగూడెం వరకు బస్సులో ప్రయాణించి బస్సు నిర్దేశ సమయంలో వస్తుందో లేదో ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎంకి టిపిసిసి మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా వినతిపత్రం సమర్పించి, మాట్లాడుతూ.. పైదిగూడెం బస్సు సర్వీస్ స్కూల్లో కాలేజీలు టైం లోనే నడుస్తుందని, ప్రయాణికులు వ్యాపారస్తుల దృశ్య సెలవు దినాల్లో కూడా నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిపో కంట్రోలర్ మాచినేని వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు

**- ఐటీడీఏ పీవో బి.రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త:



మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలనుండి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజన కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ సమస్యల గురించి గిరిజన దర్బార్ లో విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుండి యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించి, ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ,గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోర్లు, మోటార్లు ఇప్పించుట కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుట కొరకు, నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వితంతు, ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్లు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో మరియు ఆన్లైన్ ద్వారా నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,ఆర్సీ ఓ గురుకులం అరుణ కుమారి,ఏ డి ఎమ్ హెచ్ ఓ సైదులు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు,ఏపీఓ పవర్ వేణు , ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీ నారాయణ, మేనేజర్ ఆదినారాయణ,హెచ్ ఈ ఓ లింగా నాయక్,ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది ప్రమీల భాయ్, మోహన్, నాగేశ్వరరావు, జోగారావు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

### - పలు అంశాలపై విద్యార్థులకు వ కృత్వ పోటీలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 17 ప్రభాతవార్త:

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నాలుగవ రోజు కూడా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా కళాశాల తెలుగు అధ్యాపకురాలు పి.స్వప్న పాల్గొని వివిధ పాఠశాలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులకు పోటీని నిర్వర్తించడం అయినది ఈ కార్యక్రమంలో జూనియర్స్ విభాగంలో చరవాణి ఉపయోగాలు నష్టాలు అనే అంశం పై, సీనియర్స్ విభాగంలో మత్తు పదార్థాల వినియోగం వలన జరుగు నష్టాలు అనే అంశాల పైన



వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జీ మణి మృదుల, గ్రంథ పాలకుడు మధుబాబు, వాణి గ్రంథాలయ సిబ్బందివిద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రజాక్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం...

రుద్రంపూర్, నవంబర్ 17 ప్రభాతవార్త:

చంద్రుగొండ మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో రాజ్ మహమ్మద్ జాన్బీ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంలో రజాక్ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిప్పనపల్లి పంచాయతీ లోని అహ్మద్ నగర్,వెంకటాపురం, తిప్పనపల్లి గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రోగులను పరీక్షి ంచి మందులను ఉచితంగా అందజేశారు. శాస్త్ర చికిత్స అవసరమైన 15 మంది రోగులకు కంటి శాస్త్ర చికిత్స చేసేందుకు వెంటనే తమ వాహనంలో ఖమ్మం లోని మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. వారికి ఉచితంగా శస్త్ర చికిత్స చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా 2000 రూపాయలు విలువచేసే ఉచిత ఫ్యామిలీ ప్రివిలైజ్ కూపన్లను ఉచితంగా గ్రామస్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీ పీకే ఎం



ఖాన్, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ట్రస్ట్ చర్మన్ పాషా జునేద్,ఐ ఎన్ టి యు సి సభ్యులు కొమరయ్య, ఎస్కై గౌస్, సీతారామరాజు, మహేష్, రజాక్, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రెటరీ సిహెచ్ శివ నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ధరావత్ రామారావు, మచ్చా కుమార్, జాకీర్ హుస్సేన్, యాకూబాలి, ఆకుల రాంబాబు, దేవేందర్, పాషా పాల్గొన్నారు.

## ఉర్దూ, మదర్స పిల్లలకు దుప్పట్ల పంపిణీ

కొత్తగూడెం టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త:

స్థానిక ప్యూన్ బస్తి షాది ఖానా లో సోమవారం నిరుపేద విద్యార్థులకు వివేకవర్ధని విద్యార్థులు దుప్పట్ల పంపిణీ చేశారు. అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ విద్యార్థులు, వివేకవర్ధని కాలేజీ లో చదువుతున్న ఎం. డి. జునేద్ ఆలం, సయ్యద్ ఇర్ఫాన్ ఉద్దీన్, మొహమ్మద్, రాయన్, మొహమ్మద్ యాకూబ్ చలికాలం లో నిరుపేదలు చలి నుంచి ఇబ్బంది పడకుండా నిరుపేదలకు దుప్పట్లు పంపిని చేసారు. నయీమ్ ఖురేషి ముఖ్య అతిథిగ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, షమీ, సీనియర్ జర్నలిస్టు వహాబ్,



జమీల్,యాకుబ్ ఖాద్రి, బాబర్, ఫరీద్, బాబు జాని ఖాన్, ఎండి జమాల్, తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ ఆస్తుల పరిరక్షణకు పాటుపడాలి...

### - సెక్యూరిటీ సిబ్బందికి పునఃశ్చరణ శిక్షణా తరగతులు ప్రారంభం

కొత్తగూడెం, నవంబర్ 17 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణకు సెక్యూరిటీ సిబ్బంది పాటుపడాలని జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్షి ్మనారాయణ అన్నారు. సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్ అండ్ పిసి జమేదార్లకు విడతల వారీగా నిర్వహించే పునశ్చరణ శిక్షణా తరగతులలో భాగముగా సోమవారం నుంచి 22వ తేదీ వరకు కొత్తగూడెం ఎస్అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్లో నిర్వహించే 13 వ జమేదార్ల పునఃశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ.. సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మన క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, జమేదార్లు ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ గా కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. యస్ అండ్ పిసి ప్రధాన విధులలో సెక్యూరిటీ సిబ్బంది రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షి ంచి, వారిని సమన్వయంతో విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు మార్గదర్శకత్వం వహించాలని, సెక్యూరిటీ విభాగము పటిష్ఠంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షి ంచాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. త్వరలోనే సెక్యూరిటీ సిబ్బంది అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకుని సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు ఫ్యాబ్రికేటెడ్ చెక్ పోస్టులను అన్ని ఏరియాలకు అందిస్తున్నామని, నాణ్యమైన యూనిఫాం త్వరలోనే అందుతుందని, ఖాళీగా ఉన్న జూనియర్ ఇన్స్ పెక్టర్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్ డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన

### - బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ

కొత్తగూడెం లీగల్, నవంబర్ 17 ప్రభాతవార్త:

స్థానిక రైటర్ బస్తీ కొత్తగూడెం లో ఉన్న శ్రీ సత్య సాయి సమాజ సేవా ట్రస్ట్ లో సోమవారం జిల్లా న్యాయ సేవాదికార సంస్థ, కొత్తగూడెం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం, 2007 యొక్క ప్రయోజనాలు మరియు అమలు గురించి ప్రజలకు అవగాహన కల్పించవల్సిన అవసరం ఉందని తెలిపారు. వృద్ధుల సంరక్షణ, పోషణ మరియు వారి ఆస్తుల రక్షణ కోసం ఈ చట్టం కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. వృద్ధులను వారి కుటుంబ సభ్యులు నిరక్ష ్యం చేసినా, వేధించినా, ఈ చట్టం వారికి రక్షణ కల్పిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్లను పోషించడంలో వారి పిల్లలు లేదా బంధువులు విఫలమైతే, వారు పోషణ భత్యం (మైంటెనెన్సు) కోసం ట్రిబ్యునల్ను ఆశ్రయించవచ్చని అన్నారు. వృద్ధులు తమ ఆస్తిని పిల్లలకు లేదా బంధువులకు బదిలీ చేసిన




తర్వాత, వారు తమను సరిగా చూసుకోకపోతే, ఆ బదిలీని రద్దు చేసుకునే అవకాశం ఈ చట్టం కల్పిస్తుందని అన్నారు. వృద్ధులు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని, తమకు అన్యాయం జరిగినప్పుడు లేదా నిర్లక్ష్యానికి గురైనప్పుడు ఈ చట్టాన్ని ధైర్యంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. వయోవృద్ధులు లేదా వారి తరపున ఇతరులు ఈ చట్టం కింద ఫిర్యాదు చేయడానికి మెయింటెనెన్స్ ట్రిబ్యునల్ ను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, అడ్వకేట్ మారపాక రమేష్, సత్యసాయి ఆర్గనైజర్ సుబ్బారావు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో సామూహిక సాయి సత్య వ్రతం

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 17:



మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామం దత్తనగర్ లో వేంచేసి ఉన్న షిర్డీ సాయిబాబా మందిరంలో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా మహిళా భక్తులు సోమవారం సామూహిక సాయి సత్య వ్రత పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో చేశారు. ఆలయ అర్చకులు మాదిరాజు శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి దర్శనంతో పాటు వ్రత పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ప్రాచీన యోగ దినచర్యపై అవగాహన సదస్సు

రుద్రంపూర్, నవంబర్ 17 ప్రభాతవార్త:

సింగరేణి సి అండ్ ఎండి బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు ఆధ్వర్యంలో జివిటిసి సహకారంతో రుద్రంపూర్ ఏరియాలోని ఆర్ సి ఓ ఏ క్లబ్ నందు ప్రాచీన యోగ దినచర్య అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు జి మధురవాణి పాల్గొని, ఈ కార్యక్రమమును ఉదేశించి మాట్లాడుతూ... ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థలో రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత బాగుంటుందని, దీనిలో భాగముగా ప్రాచీన యోగ దినచర్యను ఏర్పాటు చేయడమైనది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ ట్రైనర్ శ్రీ షణ్ముఖ శివ చంద్ర గారు ఉద్యోగులకు ఆరోగ్యం , పురాతన యోగ జీవనశైలి పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో






కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ ఉపేంద్ర బాబు ఎస్ఓటు జియం జీవి కోటిరెడ్డి డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, జివిటిసీ మేనేజర్ బి లక్ష్మణ్ యోగ ట్రైనర్ శ్రీ షణ్ముఖ శివ చంద్ర సేవా సెక్రెటరీ వై అనిత, సేవ కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్ , ఇతర డిపార్టుమెంటు ఆఫీసర్లు, ఆఫీస్ సిబ్బంది, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దు

- ప్రతీ గింజనూ కొనుగోలు చేసేవిధంగా ఏర్పాట్లు చేసుకోవాలి
- రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని





లక్ష్మీ మ్రదేవిపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:

రైతులు పండించిన ప్రతిగింజనూ కొనుగోలు చేసేవిధంగా అధికారులు ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించినా సహించేదిలేదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీ మ్రదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సోమవారం అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు సభలో కూనంనేని మాట్లాడుతూ... రైతులు దళారులను ఆశ్రయించకుండా సహకారసంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించకుండా, నాణ్యతా ప్రమాణాల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, తరుగు పేరుతో కోత విధించకుండా సత్వరమే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తితే, తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా, కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను తరలించడంలో ఆలస్యం జరగకుండా, ఎప్పటికప్పుడు మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు చెల్లించాల్సిన నగదును కూడా త్వరగా వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. టార్పాలిన్లు, తూకాల పరికరాలు, తగిన బస్తాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఈ నూతన కేంద్రం ఏర్పాటుతో చాతకొండ, పరిసర గ్రామాలకు చెందిన రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి దూరం వెళ్లాల్సిన అవసరం తప్పిందని, దీనివల్ల వారికి సమయం, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, ఉపాధ్యక్షులు కూచుపుడి జగన్, డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాసరావు, తహసీల్దార్ శిరీష, ఎంపిడివో అంకుబాబు, ఎంపివో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖా ఏఈ రాకేష్, సివిల్ సప్లై డీటీ మహేష్, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, హౌసింగ్ ఏఈ దేవిడ్, ఆర్ఐ శివకృష్ణ, సిపిఐ నాయకులు దీటి లక్ష్మీ మ్రపతి, నూనావత్ గోవిందు, మంద గ్రాబ్రియల్, కోడి లింగయ్య, వర్స లక్ష మ్రయ్య, మాధవరావు, మంకెన ప్రసాద్, క్రాంతిభూషణ్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.




## విద్యుత్ సంస్థల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

- హెచ్142 రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. రామారావు

పాల్వంచ టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త:




తెలంగాణ విద్యుత్ సంస్థల్లో గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 142) రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రామారావు డిమాండ్ చేశారు. కెటిపియస్ ఎ కాలనీలోని సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.... గత 36 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థల్లో గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించలేదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1989 ఏపిఎస్ఈబి గా ఉన్న రోజుల్లో విద్యుత్ సంస్థల్లో కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయని, కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం రెండు సంవత్సరాలకు ఒకసారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరగాల్సి ఉండగా, అయినా 36 సంవత్సరాలు గడిచినా గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించలేదని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం కమీషనర్ ఆఫ్ లేబర్ హైదరాబాద్, తెలంగాణ ట్రాన్స్కో సియండిలకు లేఖలను పంపిస్తూ, తెలంగాణ విద్యుత్ సంస్థల్లో కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించడానికి చొరవ చూపాలని, లేదంటే అన్ని రిజిష్టర్డ్ కార్మిక సంఘాలకు గుర్తింపు హెదాను కల్పించాలని ట్రాన్స్కో యాజమాన్యమును లేఖ ద్వారా కోరినట్లు తెలిపారు. ఈ క్రమంలో కొన్ని సంఘాలు తామే గుర్తింపు సంఘం అని ఎవరికి వారు ప్రకటించుకుని కార్మికుల సమస్యలపైన పోరాటం మాత్రం చేయడం లేదన్నారు. యాజమాన్యాలు కూడా నచ్చిన వారికి అనధికార గుర్తింపును ఇస్తున్నాయని ఆరోపించారు. 36 సంవత్సరాలుగా ఎన్నికలు లేకున్నా... యాజమాన్యం కొన్ని సంఘాలను మాత్రమే అధికారికంగా చర్చలకు పిలవడం శోచనీయంగా ఉందని పేర్కొన్నారు. సింగరేణి, ఆర్.టీ.సి, జి.హెచ్.యం.సి లాంటి సంస్థలలో గుర్తింపు సంఘం ఎన్నికలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారని, ఈ విధానం విద్యుత్ సంస్థలకు ఎందుకు వర్తించదని ప్రశ్నించారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో రెగ్యులర్ కార్మికులు, ఆర్టిజన్ సమస్యలు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.శ్రీనివాసాచారి, డి.సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, తోలెం కోటేశ్వరరావు, యం. శివరాం, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక సోమవారం సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు

- పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు

పాల్వంచ టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త:






కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 40 మంది దంపతులు పీటల మీద కూర్చొని వ్రతం ఆచరించారు. ఈ పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు కిలారి సుజాత, సత్యవతి, సావిత్రి, అన్నపూర్ణ, లోగాని విజయ, రాణి, కళావతి, మాజీ జడ్పీటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, వై.వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

పాల్వంచ రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త:





రైతులు దళారులను నమ్మి మోసపోకుండా పండించిన ధాన్యాన్ని సొసైటీల ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి లాభాలు పొందాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని సోములుగూడెం గ్రామంలో పాల్వంచ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ,డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. కేంద్రాల్లో దాన్యం అమ్మితేనే ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు ఏ గ్రేడ్ రూ. 2389 లతో పాటు కామన్ గ్రేడ్ రూ.2369 లతో పాటు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల ఎప్పుడు తాను అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా,వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ రవీందర్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్,మహేశ్వరి, ఏవో శంభో శంకర, రూరల్ ఆర్ఐ నలిన్ కుమార్, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, సొసైటీ సీఈవో ప్రసాద్, లక్ష్మీ మ్మ, ఏఈఓ సత్యం,మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వరరావు, వీసంశెట్టి పూర్ణ, రాహుల్, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం స్టేడియంలో నేడు ప్రత్యేక బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం

- చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్...

కొత్తగూడెం, నవంబర్ 17 ప్రభాతవార్త:

కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ప్రకాశం స్టేడియంలో ప్రత్యేక బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీస్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ అన్నారు. సీఎండీ ఎన్.బలరామ్, డైరెక్టర్ పా గౌతం పోట్రు సూచనల మేరకు కార్పొరేట్, కొత్తగూడెం ఏరియాలలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు , రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబసభ్యులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా లో పనిచేసే రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, మెడికల్ కార్డ్ హోల్డర్స్, వారి 35 సంవత్సరాల పై ఉన్న మహిళా కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, వైద్య పరీక్షలకు వచ్చే వారు పరీక్షల కొరకు ఉదయం 9 గంటల నుంచి ప్రకాశం స్టేడియం కి రావాలని తెలిపారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం

బోనకల్, ప్రభాతవార్త:

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మైదారి డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురాకుండా పెట్టుబడిదారీ వర్గాలకు ఉపయోగపడే చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. పేద ప్రజల కోసం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వలన ప్రధానంగా వ్యవసాయ కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అటువంటి చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేయటమే కాక వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ కార్మికులను ఐక్యం చేసి సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవికాలంలో ఉపాధి లేక వ్యవసాయ కార్మికులు ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారన్నారు. ఉపాధి



హామీ చట్టం ద్వారా పని లేని వారికి పని కల్పించవలసి ఉన్నప్పటికీ ఆ విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయటం లేదన్నారు. దీనివల్ల వ్యవసాయ కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ఏడాది తుఫాను ప్రభావంతో ప్రధాన పంటలన్నీ దెబ్బతిన్నాయని ఫలితంగా వ్యవసాయ కూలీలకు పనులు లేకుండా పోయాయి అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ కార్మికులకు పని కల్పించేంతవరకు వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల నిర్వహిస్తుందన్నారు ఈ పోరాటాలలోకి వ్యవసాయ కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారం కాకపోతే వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు ద్వారా సాధించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య, నాయకులు బట్టు పురుషోత్తం, వేల్పుల భద్రయ్య, నోముల పుల్లయ్య, వత్సవాయి జానకి రాములు, తేలప్రోలు రాధాకృష్ణ, మందా సైదులు, షేక్ లాల్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

## - కేంద్ర మంత్రులను కలిసిన పిఆర్‌టియు నాయకులు

మధిర నవంబర్ 17 ప్రభాతవార్త :

ఇన్ సర్వీస్ టీచర్లకు మినహాయింపు కల్పించేలా కృషి చేయాలని పి ఆర్ టి యు నాయకులు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని కలిసి సమస్యపై వివరించే క్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, ఎంపీ డాక్టర్ లక్ష్మ న్ ను పి ఆర్ టి యురాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులగందామోదర్ రెడ్డి, సుంకర బిక్షం గౌడ్ లతో ఢిల్లీలో కలిశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి నేపథ్యంలో రాష్ట్రంలో 45 వేల మంది దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఇన్



సర్వీసు ఉపాధ్యాయులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు, అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారికి కొత్తగా టెట్ ఉత్తీర్ణత ను తప్పనిసరి చేయడం వలన ప్రయోజనం కంటే ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళన అధికంగా ఉన్నదని వారికి వివరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టంలో మార్పు లు తీసుకురావడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించే విధంగా కోర్టు దృష్టికి అప్పీల్ చేసేలా కృషి చేయాలని, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను ఒప్పించేందుకు కృషి చేయాలని కిషన్ రెడ్డిని ఎంపీ డాక్టర్ లక్ష్మ న్ ను వారు కోరారు.

# ప్రజా సమస్యలపై ..జాగృతి పోరాటం..

## - నన్ను విమర్శించే నాయకులను ఎవరు కాపాడలేరు

## - జమలాపురం మధిరలో జనం బాటలో ఎమ్మెల్సీ కవిత

**మధిర నవంబర్ 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటమే ఎజెండాగా తెలంగాణ జాగృతి పనిచేస్తుందని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత అన్నారు. జాగృతి జనం బాట ఖమ్మం జిల్లా కార్యక్రమంలో భాగంగా ఆమె మధిర నియోజకవర్గం పరిధిలోని జమలాపురం నుండి ప్రారంభించారు. ఆదివారం రాత్రి శాతవాహన సూపర్ఫాస్ట్ ఎక్స్ప్రెస్ లో మధిరకు చేరుకున్న ఆమె స్థానికంగా ఉన్న ప్రైవేటు అతిథిగృహంలో బస చేశారు. సోమవారం ఉదయం మధిర నుండి జమలాపురం కు బయలుదేరిన ఆమె శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీల అమలులో వైఫల్యం చెందిందన్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకత ఉన్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను టిఆర్ఎస్ బిజెపిలు ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయలేకపోవడం వల్లనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అన్నారు. జనం బాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో జిల్లాల వారీగా పర్యటిస్తున్నానని, ప్రజా సమస్యలను గుర్తించి అధికారులకు ప్రభుత్వానికి తెలియజేయడంతో పాటు వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే తాను



పర్యటించిన ప్రాంతాలలో అనేక సమస్యలు పరిష్కరించబడడం తన లక్ష్యం లో విజయం సాధించడమేనన్నారు. తనను విమర్శించే వారినీ ఎవరు రక్షించలేరని, తెలంగాణ జాగృతి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. అనంతరం మధిరకు చేరుకున్న ఆమె మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామ శివారులో లీడ్ క్యాప్ ఆధ్వర్యంలో లెదర్ పార్కు ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సమస్యపై స్థానికంగా ఉన్న పలువురిని అడిగి తెలుసుకున్న ఆమె లెదర్ పార్కు అంశంపై, స్థానిక మహిళలు సీఎం రిలీఫ్ ఫండ్ పై పెన్షన్లపై ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. మడుపల్లి నుంచి బయలుదేరి ఆమె సత్తుపల్లి కి వెళ్లారు. మధిర కు చేరుకున్న కవితకు రాజకీయ పార్టీలకు అతీతంగా మహిళలు కొంతమంది నాయకులు ఆమెను కలిశారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఎవరు ఈ పర్యటనలో కనిపించలేదు.

# ఎర్రజెండా బిడ్డలు ధైర్యంగా ఉండాలి....

## - కాంగ్రెస్ హత్య రాజకీయాలకు పాల్పడుతుంది...

## - సామినేని హంతకులను వెంటనే అరెస్టు చేయాలి..

## - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

చింతకాని ప్రభాతవార్త నవంబర్ 17:

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ హత్య రాజకీయాలకు పాల్పడుతుందని ఇది ప్రజాస్వామ్యానికే మచ్చగా మిగులుతుందనీ ఎమ్మెల్సీ కల్వకుంట కవిత అన్నారు. మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావు కుటుంబ సభ్యులను కల్వకుంట్ల కవిత సోమవారం రాత్రి పాతర్లపాడులో పరామర్శించారు. రామారావు హత్య జరిగిన తీరును భార్య స్వరాజ్యం కుమారుడు విజయకుమార్ ని అడిగి ఆమె తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రామారావు గొప్పతనాన్ని పేద ప్రజల కోసం ఆయన చేసిన సేవలను ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామినేని రామారావు చాలా మంచి మనిషి అని గ్రామస్తులందరూ చెబుతున్నారన్నారు. అటువంటి వ్యక్తిని కాంగ్రెస్ నాయకులు పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రామారావుని హత్య చేసి 17 రోజుల కడుస్తున్న నేటి వరకు నేరస్తులను ఎందుకు అరెస్టు చేయలేదని ఆమె పోలీసు ఉన్నతాధికారులను ప్రశ్నించారు. డిజిపి వెంటనే ఈ సమస్యపై స్పందించాలని డిమాండ్ చేశారు. రామారావు హత్యపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కుటుంబానికి తాను రాష్ట్రస్థాయిలో కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులకు బెదిరించడం భయపెట్టడం అలవాటు అన్నారు. నేరస్తులకు శిక్ష పడాలని ఆమె డిమాండ్ చేశారు. కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ ఆ కుటుంబానికి అండగా ఉండాలని అందులో భాగంగానే తాను హైదరాబాదు నుంచి రామారావు కుటుంబానికి అండగా ఉండేందుకు వచ్చానన్నారు. విప్లవాన్ని మోసే వీరులు



మీరు, ఎర్రజెండా బిడ్డలు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎర్రజెండా పేద ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. పేద ప్రజల కోసం పనిచేస్తున్న సామినేని రామారావుని హత్య చేయటం దారుణం అన్నారు. టిఆర్ఎస్ నాయకులు సామినేని అప్పారావు సిపిఎం నాయకులు కాటబత్తిని వీరబాబు సీనియర్ నాయకులు కొండ్రు జానకిరామయ్య ఓటినబోయిన అచ్చయ్య కొత్త పెల్లి వెంకటేశ్వర్లు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# డిసెంబరు 26న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ

## - ఊరూ వాడ కదిలి జయప్రదం చేయండి

## - సిపిఐ మండల కార్యదర్శి యంగల

**బోనకల్, ప్రభాతవార్త :** డిసెంబరు 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది



ఉత్సవ ముగింపు సభకు ఊరూ వాడ కదలి వచ్చి జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని ముష్టికుంట్ల, ఆళ్లపాడు, మోటమర్రి గ్రామాలల్లో శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం సోమవారం నిర్వహించారు. సిపిఐ వందేళ్ల చరిత్ర అంతా పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాటాలు చేసిందన్నారు. ఓట్లు, సీట్లు కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది సిపిఐ మాత్రమేనన్నారు. భారత స్వాతంత్రోద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, వేలాది ఎకరాల భూమి పేదలకు పంచడంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. త్యాగధనుల స్ఫూర్తితో యువత కమ్యూనిస్టు పార్టీలలో చేరి గౌరవప్రదమైన రాజకీయాలు చేయాలని ఆకాంక్షి ంచారు. నిరుపేదలకు ఇళ్ళు, రేషన్కార్డులు, పింఛన్లు దక్కే వరకు పేదల పక్షాన నిలబడి విరోచిత పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా ఖమ్మంలో 10 లక్షల మందితో నిర్వహించే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభకు 20 దేశాల పైగా ప్రతినిధులు, జాతీయ, ఆయా రాష్ట్రాల నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, ఆకెన పవన్, వంగాల కృష్ణ, కొంగర భాస్కరరావు, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో మెగా జాబ్ మేళా వాయిదా

## - పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్17:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఈనెల 19న నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళా అనివార్య కారణాలవల్ల వాయిదా పడినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇప్పటికే జాబ్ మేళా కోసం ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నట్లు, మణుగూరు లో మెగా జాబ్ మేళాను నిర్వహించే కొత్త తేదీని త్వరలోనే తెలియపరచనున్నట్లు, కావున పినపాక నియోజకవర్గం లోని నిరుద్యోగ యువత గమనించగలరని ఆయన తెలిపారు.

# కన్నుల పండువగా ఆకుతోట వారి రిసెప్షన్ వేడుకలు

ఖమ్మం నవంబర్ 17, ప్రభాతవార్త :



సీనియర్ జర్నలిస్ట్ , టిజెఎఫ్ జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, అరుణ దంపతుల ప్రథమ పుత్రుడు అన్వేషణ తో విధిత ల వివాహ వేడుక అంగరంగ వైభవంగా శనివారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. కాగా అన్వేషణ , విధిత ల రిసెప్షన్ వేడుక ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్స్ లో సోమవారం రాత్రి అట్టహాసంగా జరిగింది. కనుల పండుగ జరిగిన ఈ వేడుకకు ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ ఎమ్మెల్సీ లు




బాలసాని లక్ష్మీ నారాయణ, కొండ బాల కోటేశ్వరరావు, వార్త రీజినల్ మేనేజర్ జెవి రత్నం దంపతులు, స్తంభాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, ప్రముఖ విద్యావేత్త పారుపల్లి ఉషా కిరణ్, రవి మారుత్ ,మాస్ లైన్ రాష్ట్ర నేత పోటు రంగారావు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు పార నాగేశ్వరరావు, ఆకుల గాంధీ, మాజీ సోడా చైర్మన్ బి. విజయ్ కుమార్, జర్నలిస్టులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నేతలు, నగర ప్రముఖులు, ఆత్మీయులు , అతిరథమహారధులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రిటైర్డ్ తహసిల్దార్ సీతారామారావు సేవలు చిరస్మరణీయం


- ఆయన సేవలను కొనియాడిన వార్త పత్రికకు కృతజ్ఞతలు
- రాష్ట్రవ్యాప్త రెవెన్యూ ఉద్యోగుల కితాబు
- భద్రాచలం కేంద్రంగా స్మారక స్థూపం ఏర్పాటు చేయాలి
- అంతిమయాత్రకు తరలివచ్చిన రెవెన్యూ ఉద్యోగుల బృందం



ఖమ్మం ప్రతినిధి / ప్రభాతవార్త :



రిటైర్డ్ తహసిల్దార్ సీతారామారావు సేవలు చిరస్మరణీయమని, ఆయన సేవలను కొనియాడిన వార్తా పత్రికకు కృతజ్ఞతలు అని రాష్ట్ర వ్యాప్త రెవెన్యూ ఉద్యోగుల పక్షాన మాజీ టి ఆర్ ఈ ఎ న్ ఏ యునైటెడ్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు కే. పి ఆంజనేయులు అన్నారు. ఆదివారం సీతారామారావు మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఆయన భౌతిక ఖాయాన్ని తన స్వగృహానికి తీసుకువచ్చిన సమయంలో భారీగా రెవెన్యూ ఉద్యోగులు ర్యాలీగా వచ్చారు. అనంతరం ఖమ్మంలోని ఆయన స్వగృహంలో జరిగిన అంతిమ యాత్రలో రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగస్తులు, ఖమ్మంలో విధులు నిర్వర్తించిన జిల్లా స్థాయి ఉన్నతాధికారులు తరలివచ్చి ఆయన భౌతిక ఖాయానికి నివాళులు అర్పించి, తమ సంతాప సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... రిటైర్డ్ తహసిల్దార్ ఏ. సీతారామారావు రెవెన్యూ శాఖలో అలుపెరుగని విధులు నిర్వర్తించారని, అటువంటి వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమైన విషయం అని, ఈ వార్త రాష్ట్రవ్యాప్తంగా గల రెవెన్యూ ఉద్యోగులలో తీవ్ర మనోవేదనకు గురిచేసిందని, రెవెన్యూ శాఖ ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని అభిప్రాయపడ్డారు. అలు పెరగని సేవలు అందిస్తూ మరణించిన సీతారామారావు చిరస్థాయికృషికి చిహ్నంగా భద్రాచలంలోని ఒక సముచిత ప్రదేశంలో స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని కోరారు.



# మాయమైపోతున్న ఆర్టీసీ బస్టాండ్

- రూ.10.50 కోట్లతో చేపట్టనున్న నూతన భవనం
- తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేసిన ఆర్టీసీ

మధిర నవంబర్ 17 ప్రభాతవార్త :



మధిర నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ను కూల్చివేసే పనులు ప్రారంభమయ్యాయి. 1984 ఏప్రిల్ 25న నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆరేళ్ల తర్వాత 1990 అక్టోబర్ 26న నూతన బస్ స్టేషన్ మధిర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. కాగా నాలుగు దశాబ్దాలుగా ప్రయాణికులకు సేవలు అందిస్తూ వచ్చిన ఈ బస్టాండ్ ప్రస్తుత అవసరాలకు తగినట్టుగా లేకపోవడం శిథిలావస్థ గా సౌకర్యాలు లేమితో ఉండడంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక కృషితో రవాణా శాఖ ద్వారా రూ.10.50 కోట్ల అంచనా తో నూతన భవన నిర్మాణానికి నాలుగు నెలల క్రితం భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం నిర్మాణం చేపట్టనున్న బస్టాండ్ భవనం ఆధునిక సౌకర్యాలతో పాటు ప్రయాణికులకు బస చేసేందుకు వీలుగా డార్మెంటరీ సౌకర్యాలతో అందుబాటులోకి రానున్నది. అలాగే ఆర్టీసీని బలోపేతం చేసే చర్యలో భాగంగా ప్రత్యామ్నాయ ఆదాయ వనరుల దిశగా బస్టాండ్ ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న ఖాళీ స్థలాల్లో కళ్యాణ మండపం, పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రత్యేక ప్రతిపాదనగా పరిశీలనలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. 40 ఏళ్ల పాటు ఈ ప్రాంత ప్రజలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో అనుసంధానం చేస్తూ సత్సంబంధాలను నెలకొడుకోవడంలో సరిహద్దు డిపోగా మధిర ఆర్టీసీ డిపో బస్టాండు విస్తృతమైన సేవలు అందించింది. పలుమార్లు వివిధ కారణాలతో డిపోను ఎత్తివేయాలన్నా ప్రభుత్వాల నిర్ణయాలను మధిర ప్రాంత ప్రజలు రాజకీయ పక్షాలు కార్మిక సంఘాలు మీడియా ఐక్యంగా వ్యతిరేకించి నాటి సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క కృషితో ప్రభుత్వాన్ని ఒప్పించి డిపోను యధాస్థితిగా కొనసాగించేందుకు ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఆనాడు ఇచ్చిన హామీ తో పాటు ఆర్టీసీ సంస్థను కాపాడడం ఆర్థికంగా బలోపేతం చేయడం కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత కల్పించడం లక్ష్యంగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో హామీని అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే ఈ క్రమంలోనే మధిర డిపోను ఆధునిక కరించేందుకు గాను డిప్యూటీ సీఎం ప్రత్యేక చొరవ తీసుకొని డిపో కు అనుసంధానంగా నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చే భూమి పూజ కార్యక్రమం పూర్తి చేయడం గమనార్హం. ప్రస్తుతం నూతన భవన నిర్మాణంలో భాగంగా పాత భవనాన్ని తొలగించే చర్యలు గుత్తేదారు చేపట్టారు. కాగా పాత భవనాన్ని తొలగించే చర్యలు చేపట్టే క్రమంలో ఈ ప్రాంతానికి చెందిన పలువురు కొంత ఆవేదనను కొత్త భవనం నిర్మిస్తున్నారన్న ఆలోచనతో ఆనందాన్ని వ్యక్తం చేయడం గమనార్హం. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లోనే తాత్కాలిక షెడ్ ను ఏర్పాటు చేసి బస్టాండ్ కార్యకలాపాలను బస్సుల రాకపోకలను చేపట్టే విధంగా మధిర డిపో యాజమాన్యం చర్యలు చేపట్టింది.

# మండలంలో మద్యం దుకాణాల అద్దెలకోసం పోటీ

- గతంలో ఉన్న దుకాణాలను కాదని కొత్త భవనాల నిర్మాణం!?
- అధికార నాయకుల ఒత్తిడికి అంగీకరించిన యజమానులు.?..

తిరుమలాయపాలెం, నవంబర్ 17(ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వం కొత్త మద్యం పాలసీని అమలు దరఖాస్తు రుసుమును రూ.02 లక్షల నుండి రూ.03 లక్షలకు పెంచారు. లైసెన్స్ గడువు మాత్రం గతం మాదిరిగానే రెండు సంవత్సరాలు ఉంచారు. అయితే డిసెంబర్ 31తో రాష్ట్ర వ్యాప్తంగా పాత మద్యం పాలసీతో పాటు లైసెన్స్, దుకాణాలు కూడా రద్దు అయ్యి, కొత్త లైసెన్స్, దుకాణాలు అమల్లోకి రానున్నాయి. ఇంతటితో అంతా బాగానే ఉన్నా, డిసెంబర్ 31తర్వాత జరగబోయే పరిణామాల గురించే ఇప్పుడు చర్చ నడుస్తుంది. తిరుమలాయపాలెం మండలంలో మద్యం దుకాణాల అద్దెల కోసం అధికార పార్టీ నాయకుల పోటీపడుతున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం మండలంలో ఎక్కడ చూసిన ఇదే




చర్చ వినిపిస్తుంది. గత పది సంవత్సరాలలో మద్యం దుకాణాలు ఎవరికి వచ్చిన యధావిధిగా గతంలో ఉన్న షాపులలోని ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధన ప్రకారం మద్యం అమ్మకాలు జరిపేవారు. అయితే కొత్తగా మద్యం దుకాణాలు దక్కించుకున్న వారిని కొందరు అధికారపార్టీ నాయకులు, మద్యం దుకాణాలను పాత దుకాణాలలో కాకుండా, మేము చెప్పిన దగ్గరే ఏర్పాటు చేయాలని యజమానులకు ఒత్తిడి తెస్తున్నారట. అందుకనే మద్యం దుకాణాల కోసం కొత్తగా భవనాలను నిర్మిస్తున్నట్టు తెలుపుతున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా, అద్దెల కొరకు రాజకీయం ఎంటా అని ఆరాతీస్తే, ఇదంతా గతంలో మద్యం సిండికేట్ వ్యాపారాలలో ఒకరుగా ఉన్న వ్యక్తి అని, ఇతను స్థానిక ప్రాంతానికి చెందిన వారు కాదని, మద్యం వ్యాపారాలకోసం వచ్చి, ప్రస్తుతం మంత్రి అనుచరుడనని చెప్పుకుంటూ, మంత్రికి తెలియకుండానే మంత్రి పేరు చెప్పి ఇలాంటి కంత్రి పనులు చేస్తున్నాడని స్థానిక వ్యాపారులు ఆరోపిస్తున్నారు. అయితే వీటి వెనుకాల ఒక లోకల్ నాయకుడి హస్తం కూడా ఉందని మండలంలోని చర్చ నడుస్తుంది. ఈ ఇద్దరు కలసి గతంలో ఉన్న మద్యం దుకాణాల యాజమానుల వద్ద నుండి రూ.5 లక్షలు వసూలు చేసినట్టు, ఈ విషయాన్ని అప్పటి సిండికేట్ వ్యాపారాలలో ఒకరైన వ్యక్తే మాజీ ఎమ్మెల్యే కు చెప్పినట్టు క్యాంప్ కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం నిర్మించే భవనాలు మద్యం దుకాణాల కొరకే అని, అలా అయితే, అవి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని కూడా ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఆబ్కారీ అధికారులకు తెలుపుదామని కొందరు ప్రయత్నించగా అధికారులు స్పందించడం లేదని తెలుపుతున్నారు. ఏది ఏమైనా మద్యం తాగి తన్నుకున్నోలను చూశాము కానీ, మద్యం అద్దెలకోసం సిల్లీ రాజకీయాలు ఎంటా అని ప్రజలు నవ్వుకుంటున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

**- కార్తీక చివరి సోమవారం స్వామి వారికి అభిషేకాలు**

**- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**

**ఖమ్మం కల్చరల్, నవంబర్ 17 ప్రభాతవార్త:**







శివునికి ప్రీతీపాత్రమైన పవిత్ర కార్తీక మాసమహోత్స వాలలో భాగంగా చివరి కార్తీక సోమవారం శివాలయాల్లో అభిషేకాలు జరిపారు. నగరంలోని శివాలయం, శ్రీసత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం, ప్రభాతాకీస్ రోడ్డులోని సీతరామచంద్రస్వామి ఆలయం, ద్వారకమయి శ్రీ షిర్డి ఆశ్రమం, మరో 7శివాలయాలల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా జరి పారు. కార్తీక నాలుగవ సోమవారం కావడంతో ఆలయా లు భక్తులతో కిటకిట్లాడై. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. అత్యంత పవిత్రమైన కార్తీక చివరి సోమవారం సందర్భంగా భ్రమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వరస్వామి దేవాలయంలో . ఆశేష భక్తులు వేకువ జామున ఆలయాన్ని చేరుకొని గుంటు మల్లేశ్వస్వామికి అభిషేకాలు జరిపి హారతి తీసుకున్నారు. ఈ దేవాలయంలోని నాగ దేవతకు దీపారాధనలు చేశారు. శివనామ స్మరణతో ఆలయం కిక్కిరిసింది. భక్తులంతా భోళాశంకరుని నామాన్ని స్మరించారు. సాయంత్రం ఆకాశదీపాన్ని వెలిగించారు. స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. రాత్రి మహిళ భక్తులు దీపారాధనలు చేశారు. శివాలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఈవో రామకోటేశ్వరావు ,తోటకూరి వెంకటేశ్వర్లు, రామారావు. పూజారులు దాములూరి వీరభద్రం, దాములూరి క్రిష్ణశర్మ మడిశెట్టి మదన్మోహన్, తాళ్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు




## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**

**ఖమ్మం, నవంబర్ 17, ప్రభాతవార్త:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామానికి చెందిన భవాని, మరియమ్మ, మమత, రామకళ, శైలజ, మల్లీశ్వరి, లక్ష్మి ్మ తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ, పీడీ హౌసింగ్ అధికారులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మంలోని అబ్దుల్ కలాం ఆజాద్ స్వయం సహాయక సంఘం తరపున నిర్వహిస్తున్న షాప్ రెంట్ తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మెడికల్ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలంలో వల్లభి గ్రామ యువత గ్రామంలోని గ్రంథాలయం పరిశీలించి మూసి ఉంచిన బి.డి.సి. సెంటర్ ను ప్రారంభించి యువత పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సెక్రటరీ గ్రంథాలయ సంస్థకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ షేక్ జాన్ బీ రోటరీ నగర్ లో ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను తొలగించుటకు దరఖాస్తు సమర్పించగా ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రానైట్ ట్రేడర్స్, మార్కర్స్ అసోసియేషన్ వనమహోత్సవం

**ఖమ్మం అర్బన్ నవంబర్ 17(ప్రభాతవార్త):**



ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ సంఘం వారి ఆధ్వర్యంలో 5వ కార్తీక మాస వన సమారాధన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం సంఘము యొక్క నూతన పాలక వర్గాన్ని సంఘం గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్, వేంపటి వెంకటేశ్వర్లు సంఘం గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన పాలక వర్గం సభ్యులుఅధ్యక్షుడు నూనావత్ కిషన్సెక్రటరీ ఎస్.కె జానీ ,ఉప అధ్యక్షులు ఎస్.కె పాషా ,ఉప అధ్యక్షులు (1) కత్రం శేషగిరి ,కోశాధికారి ఆకుల సైదులు కోశాధికారి (1) ఎం.రామ్మూర్తి ,జెయింట్ సెక్రటరీ. ఎన్. నర్సిరావు8.. జాయింట్ సెక్రటరీ (2) ఎం .హనుమంతరావు ఈసీ మెంబర్స్ గా వి. శ్రీను, డి. దిలీప్, ఏ. శ్రీకాంత్, వెంకటేష్, కె. రమేష్, జి. అంజి, ఫయాజ్ఖాన్, అలీమ్ ఎన్నికయ్యారు. అనంతరంఈ సందర్భంగా సంఘము ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం వన మహోత్సవ భోజన కార్యక్రమం నిర్వహించారు.

## ఖమ్మంలో ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు

**- వారోత్సవాల సందర్భంగా అలరించిన కవి సమ్మేళనం**

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 17 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. నాలుగవ రోజు కవి సమ్మేళనం తో పాటు డాక్టర్ బాబు రత్నాకర్ యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో కవులు ఎలగందుల దేవయ్య షేక్ షఫీ వి పురుషోత్తం విజయరాజు రాజా ప్రతాప్ లెనిన్ శ్రీనివాస్ నామ పురుషోత్తం రాచమల్లు ఉపేందర్ కవి సమ్మేళనంతో అలరించారు. ఈ గ్రంథాలయ వారోత్స వాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ ఎస్ లలిత కుమారి సుమలత విజయ కుమారి నాగలక్ష్మి ్మ రవిబాబు భూక్యా బాబు సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జీవన సంధ్య ఓల్డ్ ఏజ్ హోమ్‌ను సందర్శించిన న్యాయసేవ సంస్థ కార్యదర్శి ఎం.కల్పన

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**

రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా న్యాయసేవా సంస్థ సోమవారం నాడు సీనియర్ సిటిజెన్ డే సందర్భంగా జీవన సంధ్య ఓల్డ్ ఏజ్ హోమ్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. కల్పన వృద్ధులను ను చలి బారి నుండి విముక్తి పొందడం కోసం వారికి దుప్పట్లు ను పంపిణి చేశారు. వృద్ధులకు ఏదైన సమస్య ఉంటే ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించవచ్చుని తెలిపారు. చాలా మందికి పిల్లలు ఉన్నప్పటికీ వారిని వృద్ధాశ్రమంలో ఉంచుతున్నారని వారిని చూడటానికి ఎవరు రావడంలేదని అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సభ్యుడు మందడపు శ్రీనివాసరావు మాట్లాడుతు ఏవైన సమస్యలుంటే వాటిని పరిష్కారిస్తామని అన్నారు. మరో సభ్యుడు డాక్టర్ పూర్ణచందర్ రావు వీరికి ఉచిత మెడికల్ క్యాంపు ను నిర్వహిస్తామని తెలిపారు.



## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఫిజియోథెరపీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 17:** మండల కేంద్రంలోని జిల్లా పరిష త్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజియోథెరపిస్ట్ శ్రీజ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు సోమవారం ఫిజియోథెరపీ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ పర్యవేక్షణలో ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రత్యేక అవసరాల విద్యార్థులను గుర్తించి వారంలో రెండు రోజులు సోమవారం, బుధవారాల్లో ఫిజియోథెరపీ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థోపెడిక్, కండరాలు, నరాల బలహీనతతో శారీరకంగా ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులకు ఫిజియోథెరపీ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ్మనర్సయ్య, ఉపాధ్యాయురాలు ఉమ, మండల రిసోర్స్ పర్సన్స్ రేగళ్ళ సాంబశివరావు, జక్కల శ్రీనివాస్, స్పెషల్ ఎడ్యుకేటర్ నాగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అనవసర ప్రకటనలు చేస్తే పార్టీ ఉపేక్షించేది లేదు

- ప్రతి ఒక్కరు స్థానిక ఎన్నికలపై దృష్టి పెట్టాలి
- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా



**మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్ 17:**

ప్రతి ఒక్కరు పార్టీ ఆదేశాలను గౌరవించాలని వ్యక్తి గత ఇమేజ్ కోసం సోషల్ మీడియా లో అనవసరపు ప్రకటనలు చేస్తే పార్టీ వారిని ఉపేక్షించదని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. అయన సోమవారం ప్రభాత వార్త తో మాట్లాడారు. ఈ మధ్యకాలంలో జిల్లాలో ఖాళీ గా ఉన్న మండలాల్లో పార్టీ మండల అధ్యక్షులను పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ ఆదేశాలతో ప్రకటించిన విషయం విదితమే అన్నారు. మండలాల్లో నూతన అధ్యక్షులను ప్రకటించిన తర్వాత కొత్తగూడెం, ఇల్లందు నియోజక వర్గాలలో నియోజక వర్గ ఇంచార్జీ లు ప్రకటన మీద పత్రిక ప్రకటనలు ఇచ్చిన విషయం తో పాటు జిల్లాలో పార్టీ అభివృద్ధికి కేంద్ర నాయకత్వం ఏ సూచన చేసినా వంద శాతం అమలు చేసే బాధ్యత నాది అని దానికి ఇంచార్జీలు, మండల నాయకులు కార్యకర్తలు పార్టీ ఆదేశాలను గౌరవించాలి కానీ వ్యక్తి గత ఇమేజ్ కోసం సోషల్ మీడియా లో అనవసర ప్రకటనలు చేస్తే పార్టీ ఉపేక్షించదని, నాయకులు కార్యకర్తలు స్థానిక ఎన్నికల పై దృష్టి పెట్టాలని అదేశిస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థానిక ఎన్నికల ఇంచార్జిగా ఎంపీ వద్దిరాజు. రవిచంద్రను జిల్లా అధ్యక్షునితో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని కార్యనిర్వహక అధ్యక్షులు కేటీ ఆర్ ఆదేశించినట్లు తెలిపారు. ఇల్లందు విషయం కూడా ఎంపీ ని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తో మాట్లాడమని అదేశించారని, ఇప్పటికే ప్రకటించిన మండల, పట్టణ కన్వీనర్లు ఎవరిని మార్చమని నియోజక వర్గ ఇంచార్జీలకు ప్రపోజల్ ఇచ్చే బాధ్యత మాత్రమే ఉంటుందని ప్రకటించే బాధ్యత జిల్లా పార్టీ అధ్యక్షులదే అని సూచించడం జరిగిందన్నారు. ఇక అనవసరంగా పార్టీని డిస్టబ్ చేయవద్దని అందరం కలిసి సమన్వయం తో స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అంతకంటే ఎక్కువ చేస్తే కేంద్ర పార్టీ తదుపరి సూచన చేస్తుందని అయన తెలిపారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- ఉన్నోళ్లకే ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయి
- పంటలు తడిస్తే ప్రభుత్వం పట్టించుకోవట్లేదు
- సక్రమంగా ప్రభుత్వ పాలన ఉండాలి
- ప్రభుత్వం చేతగాని తనంతోనే విద్యార్థులకు అవస్థలు
- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17:**

పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, తడిసిన పంటను ప్రభుత్వం తీసుకోవట్లేదని, రైతుకు రక్షణ కరువైందని, కౌలు రైతులకు అన్యాయం జరుగుతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. ఆయన సోమవారం మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో విలేకరులతో మాట్లాడారు. ఉన్నోళ్లకే ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయని అన్నారు. రైతుబంధు, రైతు భరోసా పేరుతో అమెరికాలో ఉన్నవారికి అప్పుడు కేసీఆర్ ఇప్పుడు రేవంత్ రెడ్డిలు డబ్బులు ఇస్తున్నారని ఆ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులను పట్టించుకోవటం లేదన్నారు. వర్షం వలన పంటలు నష్టపోయిన, తడిసి నాశనం అవుతున్న పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రభుత్వ పాలన సక్రమంగా ఉండాలన్నారు. అందరూ సమానం అనే భావనతో ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనంతోనే హాస్టల్లో విద్యార్థులు అస్వస్థత గురవుతున్నారు అన్నారు. సరైన తిండి అందట్లేదని, సక్రమంగా మెనూ అమలు కావటం లేదని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఆనాటి పరిస్థితులే కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఎటువంటి మార్పులు లేదన్నారు. కొత్త పేర్లతో సంక్షేమ పథకాలు అంటూ పాలకులు అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తడిసిన పంటను కొనుగోలు చేయడంతో పాటు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, ఆర్. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటులో నాదే కీలక పాత్ర

- విద్యార్థులు ఇష్టంతో చదువాలి
- అన్ని వసతులు కల్పిస్తా
- పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17:**

మణుగూరు ప్రభుత్వ కళాశాల ఏర్పాటులో నాదే కీలక పాత్ర అని, అన్ని వసతులు కల్పిస్తానని, విద్యార్థులు మంచి భవిష్యత్తుకు అడుగులు వేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అయన సోమవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అడ్మిని స్ట్రేటివ్ స్టాఫ్ అండ్ కంప్యూటర్ రూమ్ ను ప్రారంభించి మాట్లాడారు. పినపాక ఏజెన్సీ ప్రాంతం లోని అన్ని వర్గాల పేద పిల్లల కోసం 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి అని వారి దృష్టికి తీసుకు వెళ్లడంతో నిధులు మంజూరు చేశారని తెలిపారు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఇప్పటివరకు అంచలంచలుగా డిగ్రీ కళాశాల భవనాలను, వసతులను, రోడ్లు, కళాశాల ప్రాంగణ ప్రహరీ గోడ వంటి పనుల కోసం ప్రభుత్వంతో మాట్లాడి నిధులను మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది ని ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులకు తెలియపరుస్తూ మంచి



క్రమశిక్షణతో విద్యను ఇష్టం తో అభ్యసించి ఉన్నతమైన శిఖరాలకు చేరాలని, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి, విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేసేందుకు కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారన్నారు. మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తానని, విద్యార్థులు లక్ష్యంతో చదువుకొని గౌరవప్రదమైన వృత్తిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దొడ్డి భద్రయ్య, మణుగూరు ఏరియా ఇంచార్జ్ జీఎం డి.వి రామారావు గారు, ఎస్ ఓ టూ జి ఎం బి శ్రీనివాస చారి, డీజీఎం (పర్సనల్ )ఎస్ రమేష్ ఐటీడీఏ డీఈ మధుకర్ , డీజీఎం (సివిల్) జి శివప్రసాద్, డీజీఎం (ఫైనాన్స్) అనురాధ, తహసీల్దార్ అద్దంకి నరేష్ ఎంపీడీవో టీ. శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణ జ్యోతి, ఎంపీవో వెంకటేశ్వర రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంలో హెల్త్ క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 17:**

మణుగూరు పీ హెచ్ సీ పరిధిలో గల ఏంజేపీటీబీసీ బాయ్స్ హాస్టల్ లో సోమవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అనంతరం ఇంటరాక్షన్ విత్ డాక్టర్ ప్రోగ్రాం లో భాగంగా స్టూడెంట్స్ అడిగే ప్రశ్నలకు డాక్టర్ సమాధానం ఇచ్చి ఆడోలేస్సెంట్ బాయ్స్ కు శరీరంలో జరుగు మార్పులు గురించి వివరించడం జరిగిందని డా. నిశాంత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ , టీచర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 17:**




మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్ లో గల బాషా ఎక్సలెంట్ హైస్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా పోటీలు మంగళవారం, నవంబర్ 11 ఎక్సలెంట్ విద్యా సంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ ప్రారంభించగా పోటీలు ఆదివారంతో ముగిసాయి. కార్యక్రమంలో భాగంగా నవంబర్ 17 సోమవారం విజేతలైనా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎక్సలెంట్ ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులకు శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. విద్యార్థిని, విద్యర్థులలో క్రీడా స్ఫూర్తిని, పోటీతత్వాన్ని ఐక మత్యన్ని పెంపొందించడం క్రీడ పోటీల ముఖ్య ఉద్దేశమని అన్నారు. వేడుకలకి ముఖ్య అతిదిగా హాజరు అయిన బయ్యారం సి ఐ వెంకటేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ వాడటం తగ్గించి చదువు పై దృష్టి పెట్టాలని అన్నారు, అదేవిధంగా విద్యార్థుల క్రమశిక్షణ పై తల్లిదండ్రుల పాత్ర కీలకమని, తల్లిదండ్రులు విద్యార్థుల ప్రవర్తన తీరుపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఎంఇఓ నాగయ్య, ఇ బయ్యారం ఎస్ఐ సురేష్, కరకగూడెం ఎస్ ఐ పి వి ఎన్ రావు లు మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా లక్ష్యాన్ని ఏర్పరుచుకుని లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. చదువులతోపాటు క్రమశిక్షణతో మెలిగి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకొని బావి భారత పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఆరు రోజుల పాటు సీనియర్, జూనియర్ విభాగాలలో జరిగిన కబడ్డీ, డ్రాయింగ్, లెమన్ స్పూన్, పరుగు పందెం మొదలైన క్రీడలలో విజయం సాదించిన విద్యార్థిని, విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందించారు. అదే విధంగా పాఠశాలలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాల్వాతో సత్కరించి బహుమతులను అందించారు. వేడుకలలో విద్యార్థునుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల డైరెక్టర్స్ ఖాదర్ షరీఫ్, యూసఫ్ షరీఫ్, యాకుబ్ షరీఫ్, ఎం . వి నర్సా రెడ్డి, నరేంద్ర , సురేష్, ఇంచార్జ్ లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన ఏంజేపీటీ విద్యార్థులు

**మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్ 17:** ఈ నెల 15వ తేదీనుండి 17వ తేదీ వరకు కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన ఎస్ జీ ఎఫ్ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలలో మహాత్మ జ్యోతి పూలే బీసీ సంక్షేమ పాఠశాల(ఏంజేపీ టీ )మణుగూరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 14 రిథమిక్ పెయిర్ కేటగిరీ లో కే. కౌశిక్ 7బీ, పి. శివ కుమార్ 7బీసిల్వర్ మెడల్ సాధించడం జరిగినది ప్రిన్సిపాల్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారు లను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సీ వో రాంబాబు, ఏటీపీ ఏం శంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు ముంజాల సురేష్, పీడీ వెంకట్రావు, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.



# ప్రభుత్వ వైద్యురాలు పసుమర్తి సాయి చరిష్మాను ప్రశంసించిన మంత్రి పొంగులేటి..

**ఇల్లెందు అర్బన్, నవంబర్ 17, ప్రభాతవార్త:**

స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గత రెండున్నర సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తు, రోగులకు సేవలు అందించడంలో గాని,విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తున్న కారణంగా ప్రభుత్వ వైద్యురాలు పసుమర్తి సాయిచరిష్మను రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆదివారం ఇల్లందు పర్యటనలో ప్రభుత్వ వైద్యశాల లో ఒక కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఏర్పాటుచేసిన సభ, సమావేశంలో డాక్టర్ చరిష్మాను ప్రశంసాపత్రంతో ప్రశంసించారు.. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐటిడిఎ పి ఓరాహుల్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ హర్షవర్ధన్, ఆర్ ఎం. ఓ లు రామ్ నివాస్ , వైద్యశాల వైద్యులు డాక్టర్ చరిష్మాకు ప్రశంస పత్రం అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వైద్య విధాన పరిషత్ వైద్యశాలలో జిల్లా అధికారి డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు , ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల లో పనిచేస్తున్న వైద్యుల పనితీరు బేశుగ్గా ఉందని అన్నారు. సూపర్ డేండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ ను, గైనకాలజిస్ట్ సింధూను సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు.. వైద్యశాల అభివృద్ధికి ఎంత ఖర్చైనా పర్లేదు అని పేదలకు వైద్య సౌకర్యాలు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎంత ఖర్చయినా పర్లేదని మంత్రి








పొంగులేటి అన్నారు. డాక్టర్ సాయి చరిష్మా మాట్లాడుతూ పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందులో తెలంగాణ ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ లో కి వైద్యశాల చేరిన తరువాత ఎమ్మెల్యే కోరం కనకయ్య ,జిల్లా కలెక్టర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు ఆధ్వర్యంలో స్పెషలైజేషన్ వైద్యులు నియామకాలు, మౌలిక సదుపాయాలు కల్పన తో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలు అందుతున్నాయని ఆమె అన్నారు..

# సార్ మా డబ్బులు ఎప్పుడు వస్తాయి

**- కులగణన సర్వే చేసిన సిబ్బంది ఎదురుచూపులు**

**- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు**

**ఆళ్లపల్లి 17 నవంబర్ ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించి కుటుంబ సర్వే చేసినటువంటి సిబ్బందికి మొండి చూపడంతో ఉపాధ్యాయులకు పారితోషకం అందక నాన్న ఇబ్బందులు పడుతున్నారని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ముత్తాపురంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్యూమ రేటర్లు మరియు సూపర్వైజర్లు కులగణన చేసి సంవత్సరం కావస్తున్న నేటి వరకు వారి పారితోషకం అందకపోవడంతో అసంతృప్తికి దారితీస్తుందని కుల గణన విధులలో పాల్గొనడం వల్ల సిబ్బంది తమ వ్యక్తిగత సమయాన్ని తరగతి పాఠ్య ప్రణాళికను అదనపు పనులను పక్కనపెట్టి ప్రభుత్వ ఆదేశాలతో నిబద్ధతతో బాధ్యతరతీతంగా పని చేశారని అయిన ఇప్పటివరకు వారి బ్యాంక్ అకౌంట్లకు నగదు జమ చేయలేదని తెలంగాణ ప్రభుత్వం గత నవంబర్లో సామాజిక రాజకీయ ఉపాధి విద్య కుల సర్వే విజయవంతం చేశారని గత డిసెంబర్లోనే ఆన్లైన్ డేటా చేశారని డేటా సర్వే చేసినందుకు ఎన్యూమరేటర్లకు ఒక్కొక్కరికి10.000 ఇస్తానని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని సూపర్వైజర్లకు 12000 చొప్పున ఇస్తానని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసిన సిబ్బందికి తక్షణమే ఇవ్వవలసిన పారితోషకం ఇవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం లాలయ్య కల్తీ లక్ష్మి ్మ నారాయణ కుంజరామయ్య రవి శ్రీను స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరకే పత్తి కొనుగోళ్లు జరపాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 17:**




ప్రభుత్వం నిర్ణయించిన ధరకే మార్కెట్లో పత్తి కొనుగోళ్లు జరపాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి వెంకటి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని అన్నారు. దిగుబడులు గణనీయంగా తగ్గి రైతులు మనోవేదన చెందుతుండగా, మరోవైపు మార్కెట్లో దళారీలు పత్తి రైతును దగా చేస్తున్నారని ఆరోపించారు. తేమశాతం పేరుతో కోతలు విధించి ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువ ధరకు దళారీలు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టాల పాలైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి నరేష్, గడిదేసి కనకరత్నం, ధారావత్ రమేష్, తాటి పద్మ, ఊడల వెంకటేశ్వర్లు, లక్ష్మ ్మయ్య, సరస్వతి, రూప, బోడ అభిమిత్ర తదితరులు పాల్గొన్నారు

# అనుకున్న సమయము లోగా ఓబీ పనులు పూర్తిచేయాలి...

**- వికే కోల్ మైన్‌ను సందర్శించిన సిఎండి**

**రుద్రంపూర్, నవంబర్ 17 ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం కొత్తగూడెం ఏరియాలోని వికే కోల్ మైన్ ను సందర్శించారు. వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు. అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో , హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షి ంచారు. ఈ సందర్శన సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి, డిస్పాచ్ వివరాలను ఏరియా జిఎం ఎం. షాలేం రాజు వివరించారు. అనంతరం వ్యూ పాయింట్ వద్ద ప్లాంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ( ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, వికే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు , మేనేజర్ రామచంద్ర మురళి, ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# పత్తి రైతులు నేడు పత్తి తీసుకురావద్దు

**- జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్**

**కొత్తగూడెం, నవంబర్ 17 ప్రభాతవార్త:** జిల్లాలోని పత్తి రైతు సోదరులకు ముఖ్యమైన సమాచారం అందిస్తూ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల సంఘం పిలుపు మేరకు18 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిన్నింగ్ మిల్లులు బంద్‌లో పాల్గొననున్నాయి. అందువల్ల పత్తి రైతులు రేపు తమ పత్తిని సెంట్రల్ కాటన్ కార్పొరేషన్ వారికి అమ్ముకొనుట కోసం పత్తిని తీసుకువెళ్లకూడదని ఆయన సూచించారు. మంగళవారం సిసిఐ సీఎండీతో రాష్ట్ర జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య ముఖ్యమైన చర్చలు జరగనున్నాయని, ఈ చర్చల అనంతరం పరిస్థితులపై స్పష్టత వచ్చిన తరువాతే పత్తి కొనుగోలు ప్రక్రియపై తదుపరి సూచనలు జారీ చేయబడతాయని నరేందర్ వివరించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# మేడారం బస్సు సర్వీస్ ప్రారంభం

**ఇల్లందు, నవంబర్ 17, ప్రభాతవార్త:**



ఇల్లందు డిపో నుంచి మేడారం వెళ్లే బస్సు సర్వీస్ ను సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేడారం వెళ్లేందుకు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ప్రత్యేక బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఇల్లందు నుంచి బయలుదేరి గుండాల, పస్రా మీదుగా మేడారం చేరుకుంటుందని తెలిపారు. మరల సాయంత్రం మేడారం నుంచి పస్రా, గుండాల మీదుగా ఇల్లందు వస్తుందన్నారు. ఇల్లందు నుంచి మేడారంకు రూ. 100 టికెట్ అని, ప్రజలు ఈ బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ సూర్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కొక్కు నాగేశ్వరరావు, పింగళి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు బోధనలపై సామర్థ్యాల శిక్షణ

**ఇల్లందు అర్బన్, నవంబర్ 17, ప్రభాతవార్త:**



గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు సబ్జెక్టుకు సంబంధించిన సామర్థ్యాల అభివృద్ధికి శిక్షణ అందిస్తున్నట్లు ఈ శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలని ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి ్మ అన్నారు. సోమవారం ఇల్లందు వైటీసీ కేంద్రంలో ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 5 రోజుల ఉపాధ్యా సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాపాల్గొని శిక్షణ కార్యక్రమమును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఈ ఐదు రోజుల సామర్థ్య నిర్మాణ శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ మరియు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఆమె కోరారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం 140 మంది ఉపాధ్యాయులు, 9 మంది డి.ఆర్.పీలు పాల్గొన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏటిడిఓ భారతిదేవి, వైరా ఏటిడిఓ రమేష్, రాధమ్మ, ఖమ్మం ఏసీఎంఓ రాములు, ఎస్సీఆర్పీలు బి.బాల, బి.శంకర్ జి.మూన, డి. నాగేంద్రబాబు ఇల్లందు, ఖమ్మం హెచ్ డబ్ల్యు ఓ లు సత్యవతి తదితరులు



## అయ్యప్ప స్వామి పూజ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*దమ్మపేట, నవంబర్ 17 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో సోమవారం జరిగిన అయ్యప్ప స్వామి



పూజ మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. మల్లికార్జునస్వామి దేవాలయ ప్రాంగణంలోని శివాలయంలో అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసిన పూజా, ఇరుముఇ వేడుకల్లో పాల్గొన్న జారె ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారెను శాలువాతో సత్కరించారు. అనంతరం గండుగులపల్లి ప్రైమరీ స్కూల్‌లో జరిగిన ఇరుముడి పూజా మహోత్సవంలో పాల్గొని స్వామివారి భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు, అయ్యప్ప మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

## పేటలో ఉద్రిక్త వాతావరణం

**తెల్లవారుజామున జెసిబిలతో పేదల ఇళ్లు తొలగింపు**

**లబోదిబో మంటున్న పేదలు**

**ప్రత్యామ్నాయం చూపకుంటే కదిలేదు లేదు: షాబీర్ పాషా**

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట పట్టణంలో సోమవారం తెల్లవారుజామున ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పట్టణ సమీపంలోని రెండుచోట్ల గల ప్రభుత్వ భూముల్లో నిరుపేదలు వేసుకున్న ఇళ్ళను అధికారయంత్రాంగం భారీ యంత్రాలతో ధ్వంసం చేసింది. అధికారుల ను ప్రాధేయపడుతూ కాళ్ళ మీద పడినప్పటికీ కనీసం కనికరం కూడా చూపించకుండా అధికారి యంత్రాంగం నిర్దాక్షి ణ్యంగా కూల్చివేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి సమయం నుండే సిపిఐ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. తెల్లవారుజామున 4గంటల నుండే పోలీస్ బలగాలతో యంత్రాంగం ఇళ్లలో ఉన్న సామాన్లను లాగి పడేసి యంత్రాలతో కూల్చివేశారు.

**ప్రత్యామ్నాయం చూపకుంటే కదిలేది లేదు: షాబీర్ పాషా**

పోలీస్, రెవెన్యూ అధికారులు యంత్రాలతో దాడి చేసి విధ్వంసం చేసి ఇళ్లు తొలగించిన విషయాన్ని తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా పరిశీలించారు. ధ్వంసమైన ఇల్లు, పేదల ఆర్తనాదాలు ఆయనను కంటతడిపెట్టించాయి. అనతరం ఆయన మాట్లాడుతూ కక్షకట్టి నిర్దాక్షి ణ్యంగా పేదలు నిర్మించుకున్న ఇళ్ళను కూలగొట్టడం మాఫియా సామ్రాజ్యాన్ని తలపిస్తుందన్నారు. పాశవికంగా, నిర్దాక్షి ణ్యంగా కూల్చివేయడాన్ని స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించి వారితో చర్చలు జరిపి ఈ భూమిని స్వాధీనం చేసుకుంటే బాగుండేదని అన్నారు. వారికి ప్రత్యామ్నాయం చూపే వరకూ ఇక్కడ నుండి కదిలేది లేదని అన్నారు. లేకుంటే దశల వారీగా ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పలువురు పాల్గొన్నారు.





## రూ.5.28కోట్లతో రెండు 33కెవి సబ్ స్టేషన్‌లు మంజూరు

*దమ్మపేట, నవంబర్ 17 ప్రభాతవార్త:*
రూ.5.28కోట్ల నిధులతో అశ్వారావుపేట నియోజకవర్గానికి మరో రెండు కొత్త 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లు మంజూరి కాబడ్డాయని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గండుగులపల్లిలోని ఎమ్మెల్యే



క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రూ.5.28కోట్ల వ్యయంతో దమ్మపేట మండలంలోని మల్లారం, జగ్గారం గ్రామాల్లో 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లు మంజూరి కాబడినట్లు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్‌లు పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు విద్యుత్ సరఫరాలో ఉన్న సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని అన్నారు. నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. సబ్‌స్టేషన్‌లు మంజూరి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు ఈ సందర్భంగా జారె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సత్యప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్మార్గంగా పేదల ఇళ్ళను తొలగించారు

**నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఆదుకోవాలి**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుని డిమాండ్**

*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట పట్టణంలో నిరుపేదలు వేసుకున్న ఇళ్ళను దుర్మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించిందని వారికి ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు డిమాండ్ చేశారు. పేట కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ సమీపంలో మూడేళ్లుగా నిరుపేదలు గుడిసెలు, షెడ్డులు వేసుకొని జీవనం సాగిస్తున్నారని వారిని నిర్దాక్షి ణ్యంగా వెళ్ళగొట్టేందుకు వారి గుడిసెలను కూల్చివేయడం బాధాకరమన్నారు. దీంతో పేదలు రోడ్డున్న పడ్డారని వారికి తక్షణమే ఇల్లు మంజూరి చేయాలని కోరారు. బిఆర్ఎస్ పేదల పక్షాన పోరాడుతుందని అన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం వైరా ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

*కారేపల్లి,నవంబర్17,ప్రభాతవార్త:*
సింగరేణి మండల పరిధిలోని భజ్యాతండా గ్రామంలో ఉన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.వైరా క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పట్ల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.ఈ మర్యాదపూర్వక భేటీలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అజ్మీర హేమ్లా నాయక్ అజ్మీర నరేన్,అజ్మీర కిషోర్ నాయక్,సురేష్ నాయక్, వాంకుడోత్ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు




## సేవాగుణంలో కందాళ ఉపేందర్ రెడ్డి కి సాటిలేదు.

**మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి**

**ఏలువారిగూడెం కోలాట బృందానికి 20 వేలుఆర్థిక సాయం.!**

*తిరుమలాయపాలెం, నవంబర్ 17(ప్రభాత వార్త)*
గ్రామీణ ఆడబిడ్డల జానపద నృత్య కోలాటం కళాకారులకు అండగా ఉంటానని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చారని మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దేవరం దేవేందర్ రెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని ఏలువారిగూడెం గ్రామంలోని



నృత్య కోలాటం కళాకారులు కాలి గజ్జెలు,ఏకరూప చీరెలు లేక ఇబ్బందులు పడుతుండగా ఆయన కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన కందాళ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కళలను కాపాడుతున్న నృత్య కోలాటం ఆడబిడ్డల సొంత తోబుట్టువుగా ఆదుకుంటానని తెలిపి ఇరవై వేల రూపాయలను ఆర్థిక సాయంగా ప్రకటించారు.ఆదివారం రాత్రి స్థానిక గ్రామ ప్రజల సమక్షంలో దేవేందర్ రెడ్డి నృత్య కోలాటం బృందానికి!!!20 వేల రూపాయల నగదును అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాగుణంలో కందాళ ఉపేందర్ రెడ్డి కి సాటి లేదని తెలిపారు.ఎండనక వాననక శరీరకంగా శ్రమిస్తూ నృత్యం కోలాటం ప్రదర్శనలు చేస్తున్న కళాకారులకి భవిష్యత్ లోనూ అండగా ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యల్మారెడ్డి అశోక్ రెడ్డి, యమున రెడ్డి,ఉపేందర్,నరసింహా,వెంకన్న, శ్రీరాములు,ఎల్లయ్య,కోలాటం మాస్టర్ గణేష్,కళాకారుల బృందం,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోలాట బృందం కందాల కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కామేపల్లిలో వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

**విజయవంతంగా హోమగుండం ప్రవేశం**

*కామేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*
కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సోమవారం రాత్రి అయ్యప్ప మహా పడిపూజ ను వైభవంగా నిర్వహిం చారు.అయ్యప్ప మాలదారులు మొండ్రు పుల్లయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అ త్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధం గా మహా పడిపూజ నిర్వహించారు. అనంతరం హోమగుండం ప్రవేశ కార్యక్ర మం ను విజయవంతంగా నిర్వహించా రు.కామేపల్లి, కారేపల్లి,ఏన్కూర్ మండలా లతో పాటు జిల్లా నలుమూలల నుండి అయ్యప్ప భక్తులు విరివిగా పాల్గొన్నారు.అయ్యప్ప ట్రస్ట్ ( సేవా సమితి ) ఆధ్వర్యం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ,హోమగుండం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ నాయకులు,కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెం రవి పాల్గొని సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు.ఆయా కార్యక్రమాలతో మండల కేంద్రమైన కామేపల్లి అయ్యప్ప నామస్మరణతో మారు మోగిపోయింది.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంత రించుకుంది.కాగా కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన,సహకరించిన ప్రతి ఒక్కరికిపుల్లయ్య గురుస్వామి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆరుద్రబ్రహ్మం గురుస్వామి, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్,అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,భక్త బృందం, గ్రామ పెద్దలు కోటగిరి రాము, అయ్యప్ప స్వాములు విరివిగా పాల్గొని ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.



# ప్రజా సమస్యల కోసం పోరాడుతా

**వైరా కూరగాయల మార్కెట్ రెండు నెలల్లో పూర్తి చేయాలి**

**చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి జాగృతి**

**అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

*వైరా టౌన్ నవంబర్ 17 (ప్రభాతవార్త)*

ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వైరాలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వైరా నియోజకవర్గ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన సమీకృత కూరగాయల మార్కెట్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం కూరగాయల మార్కెట్లో ఉన్న మహిళలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరతగతిన నెరవేర్చాలని పెన్షన్లు ఇళ్ల స్థలాలు మహిళలకు త్వరగా వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజా సమస్యల కోసం జాగృతి ఎల్లవేళలా పోరాడుతూ ఉంటుందని తెలిపారు. అసంత్రుప్తిగా మిగిలిపోయిన వైరా కూరగాయల మార్కెట్ను రెండు నెలల్లోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులకు ఆమె సూచించారు. మూడు సంవత్సరాలైనా కూరగాయల మార్కెట్ పూర్తి కాకపోవడం బాధాకరమని అన్నారు. మహిళలు కొన్ని సమస్యలను దృష్టికి తీసుకు వచ్చారని ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కవిత తెలిపారు. హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని ఈరోజే ప్రాజెక్టుల పరిశీలన చేశామని ఆమె తెలిపారు.త్వరలోనే జాగృతి కమిటీలు వేస్తామని తెలిపారుఆమె తెలిపారు.ఈకార్యక్రమంలోజగదీష్ రాష్ట్ర జాగృతి నాయకురాలు మారేపల్లి మాధవి, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కామేపల్లి మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన విజయవంతం

**కామేపల్లి పెద్ద చెరువులో 100 శాతం రాయితితో**

**మత్స్యకార సంఘం**

**రైతులకు చేప పిల్లలు పంపిణీ**

**సిపిఎం జిల్లా నాయకులు దుగ్గిన కృష్ణ కు పరామర్శ**

**ఇందిరమ్మ ఇళ్లపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**

**100 శాతం రాయితితో ఇచ్చే చేప పిల్లలను**

**మత్స్యసంఘం సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి**

**మత్స్యశాఖ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వంఅధిక ప్రాధాన్యత**

**చేపల ఉత్పత్తి ద్వారా సంఘం సభ్యులంతా**

**లాభాసాటిగా మారాలనేదే ప్రజా ప్రభుత్వ సంకల్పం**

*కామేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం విస్తృతంగా నిర్వహించిన పర్యటన విజయవంతం అ యింది.కామేపల్లి గ్రామ పెద్ద చెరువులో ప్రజా ప్రభుత్వం మత్స్య శాఖ అభివృద్ధికై సంఘ సభ్యులకు 100 శాతం రాయితితో అందజేస్తున్న చేపపిల్లలను చెరువులో వదిలారు.సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి క్రిష్ణ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిస్టమ్ పెండింగ్ సమస్యలతో నిర్మాణం జరగని ఇళ్ళ పై స్థానిక ఎంపీడీఓ జి.రవీందర్ తో సమీక్ష జరిపి త్వరితగతిన పెండింగ్ సమస్యల ను పూర్తి చేసి ఇళ్ళ నిర్మాణం పూర్తి అ య్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.100 శాతం రాయితితో ఇచ్చే చేప పిల్లల ను మత్స్యసంఘం సభ్యులు సద్వినియో గం చేసుకోవాలని కోరారు.మత్స్యశాఖ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధా న్యత ఇస్తున్నట్లు తెలిపారు.చేపల ఉత్ప త్తి ద్వారా సంఘం సభ్యులంతా లాభాసా టిగా మారాలనేదే ప్రజా ప్రభుత్వ సంక ల్పం అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మత్స్య శాఖ ఏడి శివ ప్రసాద్,ఎంపీడీవో జీ.రవీందర్,తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఏవో భూక్య తారా దేవి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మె న్ బానోత్ రాంబాబు,కామేపల్లి మం డల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసిం హారెడ్డి,కొండాయిగూడెం,కామేపల్లి సొసైటి చైర్మెన్లు ధనియాకుల హనుమంతరావు, పుచ్చకాయల వీరభద్రం,సొసైటీ వైస్ చైర్మ న్ గుజ్జర్లపూడి రాంబాబు,మార్కెట్ కమి టి డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,తోటకూరి శీవయ్య, మాజీ సర్పంచ్ అజ్మీ ర రామదాసు నాయక్,కొర్ర రాములు,ఏ. అర్జున్,డి.సుందరం,రాయల లక్ష్మయ్య, బండి నరసింహారావు,గుడివాడ శ్రీనివా సరావు,బి.సుమన్ తదితరులు పాల్గొన్నా రు,





## టీఎస్ యూ టీ ఎఫ్12వ.మండల మహాసభలను విజయవంతం చేయండి

**జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు**

*ఏన్కూరు, నవంబర్ 17, ప్రభాతవార్త :*

ఈనెల 19వ తేదీన మండల కేంద్ర మైన ఏనుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో కూరపాటి పాండురంగయ్య ప్రాంగణంలో నిర్వహించబోతున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటీఎఫ్) ఏన్కూరు మండల శాఖ 12వ. మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వర రావు ఉపాధ్యాయులను కోరారు.మండల అధ్యక్షులు బానోతు రామచంద్ అధ్యక్ష తన జరిగిన మండల కమిటీ సమావేశంలో డీఎస్ నాగేశ్వరరావు పాల్గొని మాట్లా డుతూ మహాసభకు ఉపాధ్యాయులు..సంఘ సభ్యులు..కార్యకర్తలు..శ్రేయోభిలా షులు అధిక సంఖ్యలో హాజరై కమిటీ పని తీరుపై చర్చించాలని..అదేవిధంగా భవి ష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకోవాలని..ఉపాధ్యాయులకు మంచి సర్వీస్ అంది స్తూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఎల్లవేళల కృషి చేయాలని అందుకు అనుగు ణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మం డల ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య,ఉపాధ్యక్షులు జె.పుల్లయ్య,శ్రీదేవి,రాఘవ రావు,నరసింహారావు, శంకర్ రావు, నాగేశ్వరరావు,శ్యాం కుమార్,సింగ్యా,రమేష్,పాల్గొన్నారు.







## కన్నుల పండువగా ఆకుతోట వారి రిసెప్షన్ వేడుక

**ఆత్మీయులు, అతిరథమహారధుల రాకతో రిసెప్షన్ సందడి**


*ఖమ్మం నవంబర్ 17, ప్రభాత వార్త :*

సీనియర్ జర్నలిస్ట్ , టిజెఎఫ్ జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, అరుణ దంపతుల ప్రథమ పుత్రుడు





అన్వేషణ తో విధిత ల వివాహ వేడుక అంగరంగ వైభవంగా శనివారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. కాగా అన్వేషణ , విధిత ల రిసెప్షన్ వేడుక ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్స్ లో సోమవారం రాత్రి అట్టహాసంగా జరిగింది.కనుల పండుగ జరిగిన ఈ వేడుకకు ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, కొండ బాల కోటేశ్వరరావు, వార్త రీజినల్ మేనేజర్ జెవి రత్నం దంపతులు, స్తంభాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, ప్రముఖ విద్యావేత్త పారుపల్లి ఉషా కిరణ్, రవి మారుత్ ,మాస్ లైన్ రాష్ట్ర నేత పోటు రంగారావు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు పార నాగేశ్వరరావు, ఆకుల గాంధీ,మాజీ సోడా చైర్మన్ బి. విజయ్ కుమార్, జర్నలిస్టులు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నేతలు, నగర ప్రముఖులు, ఆత్మీయులు , అతిరథమహారధులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి ఉత్పాదక సాధిస్తాం...

**- యోగ కార్యక్రమంలో సింగరేణి జిఎం శ్రీనివాస్...**

సత్తుపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త:






సింగరేణి సిఎండీ బలరాం నాయక్ ఆదేశాల మేరకు సత్తుపల్లి జెవిఆర్‌ఓసి 2 విశ్రాంతి భవనంలో సోమవారం ప్రాచీన యోగా దినచర్య కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులు అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థలో రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధిస్తామని దీనిలో భాగంగా ప్రాచీన యోగా దినచర్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం అయిందని ఆయన అన్నారు. యోగ ట్రైనర్ షణ్ముఖ శివచంద్ర మాట్లాడుతూ ఉద్యోగులు కు ఆరోగ్యము పురాతన యోగా జీవనశైలి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జె.వి.ఆర్, కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఎన్వీఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ, జెవిఆర్ సిహెచ్ వి, హెచ్ ఓ డి సోమశేఖర్, జెవిఆర్, కృష్ణారం, ప్రాజెక్టు ఇంజనీర్లు డి శ్రీనివాసరావు, జి వెంకటేశ్వరావు, జె వి ఆర్ ఓ సి ఎస్ ఓఎంలుబి, రాజేశ్వరరావు, జి.కళ్యాణ్ రామ్, కిష్టారం ఎస్ఓఎం బుడగం రామకృష్ణ, వెల్ఫేర్ అధికారులు ధారా కావ్య, కే శ్రీనివాస్, ఐఎన్టియుసి నాయకులు నాగప్రసాద్ ఏఐటి యుసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సుధాకర్, పలువురు ఉద్యోగులు ఆఫీస్ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.

## అథ్లెటిక్ పోటీల్లో సత్తుపల్లి మైనార్టీ గురుకుల విద్యార్థులు ప్రతిభ..

**సత్తుపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ గేమ్స్ లో సత్తుపల్లి మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు తమ ప్రతిభ సాటి పాఠశాల పేరు నిలబెట్టారు.పట్టణంలోని పోస్టాఫీస్ రోడ్డులో గల మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు అథ్లెటిక్స్ లో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ గేమ్స్ లో సత్తుపల్లి మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు షేక్.పరీఫ్ (లాంగ్ జంప్)అండర్ 17 లో, బానోత్ సురేంద్ర బాబు (400మీ)రన్నింగ్ అండర్14 లో, షేక్.అయాజ్ (చెస్)అండర్19 లో మంచి ప్రతిభ కనబరిచి ఎస్‌జిఎఫ్ సర్టిఫికెట్లు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య, పిఈటి మహర్షి, అధ్యాపకులు అభినందించారు.



## టేకులపల్లిలోని మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

పెనుబల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త:

జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండలం టేకులపల్లిలోని మోడల్ స్కూలు సోమవారం తె లంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ భవనం పెచ్చులూడి ప్రమాదకారంగా ఉండటం, ఇటీవల భోజనంలో బొద్దింకలు, పురుగులు వచ్చి విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం తదితర సమస్యలను కవిత విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



## శ్రీ నీలాద్రీశ్వరుడి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జడ్జి అపర్ణ

పెనుబల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త:

కార్తీక మాసం సోమవారం పురస్కరించుకుని పెనుబల్లి మండలం నీలాద్రి నందలి శ్రీ నీలాద్రీశ్వర స్వామి వారి దేవస్థానం నందు జిల్లా జడ్జి అపర్ణ, సత్తుపల్లి పిపి రాజాగౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామి వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## చంద్రుపట్ల గ్రామము లో ముమ్మరంగా ధాన్యం కొనుగోలు

కల్లూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:

కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీలో చెన్నూరు డిసిసిబి వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు వినియోగించుకోవాలని దళారులకు ధాన్యం అమ్మితే ప్రభుత్వం ఇచ్చే బోనస్ కోల్పోతారని, ప్రభుత్వం నిర్ణయించిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యం అమ్ముకోవాలని, సొసైటి అధికారులు సిబ్బంది రైతులకు తెలియజేశారు.



## అంకితభావంతో పనిచేస్తా

తల్లాడ, నవంబర్ 17, ప్రభాతవార్త

నాపై ఎంతో నమ్మకం ఉంచి తనకు ఉపాధ్యక్ష పదవిని అప్పగించినందుకు అంకితభావంతో పనిచేస్తానని ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన షేక్ నజీర్‌పాషా అన్నారు. సోమవారం ఖమ్మంలో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నజీర్‌పాషాను అధ్యక్షులు సునావత్ కిషన్, గౌరవాధ్యక్షులు అదాలత్ నరేందర్, గౌరవ సలహాదారుల ఉపేందర్, జాయింట్ సెక్రెటరీ షేక్ జాని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నజీర్‌పాషా మాట్లాడుతూ సంఘ బలోపేతానికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన గ్రానైట్ ప్రతినిధులకు ఆయన పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.






## కీసర రాంబాబును పరామర్శించిన డాక్టర్ మట్టా...

సత్తుపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త:



సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కిసర రాంబాబు తండ్రి కీసర శంకరం ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుగ్గపాడు లోని ఆయన స్వగృహానికి సోమవారం వెళ్లికిసర శంకరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు కేసరి రాంబాబు, కుటుంబ సభ్యులు లను డాక్టర్ మట్టా పరామర్శించారు. ఆయన వెంట సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, భీమిరెడ్డిసుబ్బారెడ్డి,బుగ్గపాడు కాంగ్రెస్ నాయకులు, శ్రీను, బుగ్గపాడు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు...శివాలయం వెళ్లటానికి రోడ్డు ఏర్పాటుకు కృషి ... బుగ్గపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయం వెళ్ళటానికి సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణం కొరకు మట్టి రోడ్డును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ సోమవారం పరిశీలించారు. శివాలయం వనులు ప్రారంభంలో జరుగుతున్న దృష్ట్యా ఆలయ కమిటీని కలిసి ఏమేమి కావాలో అవసరమైన పనులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చేపిస్తానని ఆలయ కమిటీకి డాక్టర్ మట్ట దయానంద హామీ ఇచ్చారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఐడిసి చైర్మన్....

సత్తుపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ద్రోణం రాజు మల్లికార్జున్ శర్మ ఆలయ ధర్మకర్తలు పూర్ణకుంభ స్వాగతంతో ఆహ్వానించి మొవ్వ విజయబాబును ప్రత్యేక పూజలు చేయించారు. అదేవిధంగా శనివారం మహా అన్న ప్రసాదానికి వితరణగా మువ్వా విజయబాబు హామీ ఇచ్చారు.మండల మహా పూజలో పాల్గొన్న కూసం పూడి సత్తుపల్లి పట్టణంలోని జెవిఆర్ పార్క్ ఎదురుగా ఉన్న శ్రీ హరిహరత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో కమిటీ వారి ఆధ్వర్యంలో సోమవారం మండల పూజ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రైతులు కొనుగోలు చేసిన ప్రతీ వస్తువుకు రశీదు ఇవ్వాలి

### కూసుమంచి ఏడీఏ యం.సతీష్ వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*

రైతులు కొనుగోలు చేసే ప్రతీ వస్తువుకు డీలర్లు రశీదులు ఇవ్వాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం.సతీష్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువులు, పురుగు మందుల డీలర్ల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడిఏ యం. సతీష్ మాట్లాడుతూ డీలర్



లు రిజిష్టర్ నిర్వహణను ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. ప్రతీ రోజు స్టాక్ వివరాలను నోటీస్ బోర్డుల పై ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. నిబంధనలు తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రభుత్వం అనుమతి పొందిన విత్తనాలు, ఎరువులను మాత్రమే డీలర్ లు విక్రయించాలని ఆయన చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి పై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవోలు అరవింద్, అవినాష్, దుర్గాభవాని, శిరీష, డీలర్ల సంఘం ప్రతినిధులు గెల్లా వెంకటేశ్వరరావు, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, బి.రాముడు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మూటాపురం గ్రామం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ, ఏఈవో, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

*నేలకొండపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*

అమ్మగూడెం గ్రామంలో అయ్యప్ప మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. 41 రోజుల పాటు



అత్యంత భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీక్ష మండలంను పూర్తి చేసుకుని ఇరుముడి కట్టుకుని శబరిమల బయలుదేరారు. ఈ సందర్భంగా అయ్యప్ప భజనలు నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణఘోష ను వినిపించారు. శబరిమల బయలు దేరిన భక్తులకు అవసరమైన ఖర్చులకు గ్రామానికి చెందిన అడపాల రామారావు, సుమతి దంపతులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి తాటికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మద్యం దుకాణాల అద్దెలకోసం పోటీ.

**గతంలో ఉన్న దుకాణాలను కాదని కొత్త భవనాల నిర్మాణం!?**

**అధికార నాయకుల ఒత్తిడికి అంగీకరించిన యజమానులు.?..**

*తిరుమలాయపాలెం, నవంబర్ 17(ప్రభాత వార్త)*

తెలంగాణ ప్రభుత్వం కొత్త మద్యం పాలసీని అమలు దరఖాస్తు రుసుమును రూ.02 లక్షల నుండి రూ.03 లక్షలకు పెంచారు. లైసెన్స్ గడువు మాత్రం గతం మాదిరిగానే!!!రెండు సంవత్సరాలు ఉంచారు. అయితే డిసెంబర్ 31తో రాష్ట్ర వ్యాప్తంగా పాత మద్యం పాలసీతో పాటు లైసెన్స్,దుకాణాలు కూడా రద్దు అయ్యి, కొత్త లైసెన్స్,దుకాణాలు అమల్లోకి రానున్నాయి. ఇంతటితో అంతా బాగానే ఉన్నా, డిసెంబర్ 31తర్వాత జరగబోయే పరిణామాల గురించే ఇప్పుడు చర్చ నడుస్తుంది. తిరుమలాయపాలెం మండలంలో మద్యం దుకాణాల అద్దెల కోసం అధికార పార్టీ నాయకుల పోటీపడుతున్నట్లు తెలుస్తుంది.ప్రస్తుతం మండలంలో ఎక్కడ చూసిన ఇదే చర్చ వినిపిస్తుంది.గత పది సంవత్సరాలలో మద్యం దుకాణాలు ఎవరికి వచ్చిన యధావిధిగా గతంలో ఉన్న షాపులలోనే ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధన ప్రకారం మద్యం అమ్మకాలు జరిపేవారు.అయితే కొత్తగా మద్యం దుకాణాలు దక్కించుకున్న వారిని కొందరు అధికారపార్టీ నాయకులు,మద్యం దుకాణాలను పాత దుకాణాలలో కాకుండా,మేము చెప్పిన దగ్గరే ఏర్పాటు చేయాలని యజమానులకు ఒత్తిడి తెస్తున్నారట.అందుకనే మద్యం దుకాణాల కోసం కొత్తగా భవనాలను నిర్మిస్తున్నట్లు తెలుపుతున్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా,అద్దెల కొరకు రాజకీయం ఎంటా అని ఆరాతీస్తే,ఇదంతా గతంలో మద్యం సిండికేట్ వ్యాపారాలలో ఒకరుగా ఉన్న వ్యక్తి అని, ఇతను స్థానిక ప్రాంతానికి చెందిన వారు కాదని,మద్యం వ్యాపారాలకోసం వచ్చి,ప్రస్తుతం మంత్రి అనుచరుడనని చెప్పుకుంటూ,మంత్రికి తెలియకుండానే మంత్రి పేరు చెప్పి ఇలాంటి కంత్రి పనులు చేస్తున్నాడని స్థానిక వ్యాపారులు ఆరోపిస్తున్నారు.అయితే!!!వీటి వెనుకాల ఒక లోకల్ నాయకుడి హస్తం కూడా ఉందని మండలంలోని చర్చ నడుస్తుంది.ఈ ఇద్దరు కలసి గతంలో ఉన్న మద్యం దుకాణాల యజమానుల వద్ద నుండి రూ.5 లక్షల వసూలు చేసినట్లు,ఈ విషయాన్ని అప్పటి సిండికేట్ వ్యాపారాలలో ఒకరైన వ్యక్తే మాజీ ఎమ్మెల్యే కు చెప్పినట్లు క్యాంప్ కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం నిర్మించే భవనాలు మద్యం దుకాణాల కొరకే అని,అలా అయితే, అవి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని కూడా ఆరోపిస్తున్నారు.ఈ వ్యవహారంపై ఆబ్కారీ అధికారులకు తెలుపుదామని కొందరు ప్రయత్నించగా అధికారులు స్పందించడం లేదని తెలుపుతున్నారు.ఏది ఏమైనా మద్యం తాగి తన్నుకున్నోలను చూశాము కానీ,మద్యం అద్దెలకోసం సిల్లీ రాజకీయాలు ఎంటా అని ప్రజలు నవ్వుకుంటున్నారు.ప్రస్తుతం దీనికి సంబంధించిన పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20 వరకు జరుగనున్నట్లు చెప్పారు. ఈ వారోత్సవాల్లో గ్రంథాలయాలకు సంబంధించిన అనేక రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు, యువకులకు గ్రంథాలయాల ప్రాధాన్యతను వివరించడమే ముఖ్య ఉద్దేశమని ఆమె చెప్పారు. కళాశాలలో ఉన్న గ్రంథాలయంలో ప్రతి ఒక్క పుస్తకము విద్యార్థి, భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని నిత్యజీవితంలో అలవాటుగా చేర్చుకోవాలని, దీనివలన విద్యార్థికి మానసిక ఉల్లాసంతో పాటు జ్ఞానం పెంపొందడంతో పాటు, సమయం కేటాయించే శక్తి పెరుగుతుందని అన్నారు. రోజువారి వారపత్రికలు, దినపత్రికలు, తెలుగు, ఇంగ్లీషు మాధ్యమంలో విద్యార్థులు రోజు చదవడం అలవాటు చేసుకోవాలని దీని ద్వారా పఠనా శక్తిని పెంచుకోవడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా పెరుగుతాయని ఆమె అన్నారు. పఠనం ద్వారా భాష ప్రావీణ్యత కూడా పెరుగుతుందన్నారు. ఈ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయ ఇంచార్జి డాక్టర్ జెడ్. మార్జియనా, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.






## పాలేరు రిజర్వాయర్ ను పరిశీలించిన ఆనకట్ట భద్రతా నిపుణుల టీం

### ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు వెల్లడి

*కూసుమంచి, నవంబర్ 17 (ప్రభాతవార్త) :*

పాలేరు రిజర్వాయర్ ఆనకట్టను, క్రస్ట్ గేట్లను, డ్యాంను నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ టీం సభ్యులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు డ్యాం గట్టితనం, మట్టి కట్టను, గేట్లను పరిశీలించి తుది నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, డీఈ రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆనకట్ట భద్రతా నిపుణులు అశోక్ కుమార్ గంజు మాట్లాడుతూ 2021 సంవత్సరంలో ప్రభుత్వాలు ఏర్పాటు



చేసిన పాలసీ కాలపరిమితి ముగిసినందున డ్యాం కు సంబంధించి నాణ్యతను పరిశీలించేందుకు ప్రస్తుతం పనిచేస్తున్న, గతంలో పనిచేసి రిటైర్డ్ అయిన సభ్యులతో ఏర్పాటు చేయబడిన టీం సభ్యుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఏమైనా లోపాలు ఉంటే టీం సభ్యులు అందజేసిన సమాచారం నుంచి ప్రభుత్వం తక్షణం నిధులు కేటాయించి సమస్యను పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఈ



మంగళంపూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్యాం పరిరక్షణకోసం నిపుణులైన ఇంజనీర్ల డ్యాం పటిష్టతను ముందస్తుగా అంచనా వేసేందుకే ఈ పర్యటన అని తెలిపారు. ఈ టీంలో సీడబ్ల్యూసీ సభ్యులు, రిటైర్డ్ సీఎన్సీ, సీనియర్ జియాలజిస్ట్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆనకట్ట భద్రతా నిపుణులు అశోక్ కుమార్ గంజు చైర్మన్, పీ రామరాజు మెంబర్, ఎం రాజు, కే సత్యనారాయణ, డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎస్ఈ సారంగం, డీఈ సతీష్, ఖమ్మం ఇరిగేషన్ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, ఈఈ రమేష్, డీఈ రత్నకుమారి, జేఈ శేఖర్, రమాదేవి పాల్గొన్నారు.

## పత్తి రైతులకు మద్దతుగా నేడు జరిగే ఆందోళనను జయప్రదం చేయండి!

### మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న.

*తిరుమలాయపాలెం, నవంబర్ 17(ప్రభాత వార్త)*

రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నేడు జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న పిలుపునిచ్చారు.నేడు ఉదయం 08:00 గంటలకు ఖమ్మం పత్తి మార్కెట్లో బిఆర్ఎస్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరుగుతుందని,అకాల వర్షాలతో వాతావరణ పరిస్థితులతో ఇప్పటికే దిగుబడి రాక అతలాకుతలమవుతున్న పత్తి రైతులను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు.కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రాష్ట్రంలో ఏ మార్కెట్లో కూడా అమలు కావడం లేదని, తేమశాతం పేరుతో పత్తి రైతులను దళారులు,సిసిఐ కుమ్మక్కై



నిలువునా దోచుకుంటున్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన పత్తిని అన్ని మార్కెట్లలో తేమ శాతంతో సంబంధం లేకుండా తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ, రేపు ఉదయం చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో మండల పరిధిలోని అందరు పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందిస్తాం

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, నవంబర్ 17, ప్రభాతవార్త:**
సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందిస్తామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లో సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ పరిహారం రేటు నిర్దారణ కు సంబంధిత రైతులతో అదనపు కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాల లో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరించామని అన్నారు. బాజుమల్లాయిగూడెం గ్రామంలో ఎకరానికి 2 లక్షల 70 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 40 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 10 లక్షల 80 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించిందని అన్నారు. ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 64 వేల రూపాయలు కలిపి మొత్తం 11 లక్షల 44 వేలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపారు. రేలకాయపల్లి గ్రామంలో ఎకరానికి 2 లక్షల 92 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 85 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 11 లక్షల 70 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించిందని అన్నారు. ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 70 వేల 390 వేల రూపాయలు కలిపి మొత్తం 12 లక్షల 40 వేల 390 రూపాయలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపారు. 2022 నుంచి భూముల ధరల సవరణ జరగలేదని, భూముల ధరల సవరణ జరిగినా కూడా 10 నుంచి 15 శాతం కంటే ఎక్కువ పెరగదని, రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ జిల్లా కలెక్టర్ ప్రతి సంవత్సరం 11 శాతం చొప్పున పెంచి ఎకరం విలువ 3 లక్షల 59 వేల అవుతుందని, వీటికీ 4 రెట్లు పెంచి 14 లక్షల 37 వేలు, అదనపు విలువ పెంచితే 14 లక్షల 50 వేల వరకు మాత్రం పరిహారం ఇచ్చేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చివరికి బాజుమల్లాయిగూడెం గ్రామ రైతులకు ఎకరానికి 15 లక్షలు, రేలకాయపల్లి గ్రామ రైతులకు ఎకరానికి 16 లక్షల రూపాయలు భూమికి పరిహారం అందుతుందని అన్నారు. భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, ఇతర నిర్మాణాలకు విడిగా పరిహారం అందిస్తామని అన్నారు. ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసిన తేది ముందు నుంచి 3 సంవత్సరాల వరకు లావాదేవీలు పరిశీలించి సరాసరి ధర నిర్ణయించడం జరిగిందని అన్నారు. భూములలో ఏవైనా పరికరాలకు, నిర్మాణాలకు పరిహారం మిస్ ఐతే దరఖాస్తు అందిస్తే మరోసారి పరిశీలించి పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు. రైతులను అనవసరంగా మభ్యపెట్టి మోసం చేయాలనే ఉద్దేశం జిల్లా యంత్రాంగానికి లేదని, రైతుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, చర్చించి సాధ్యమైనంత మేరకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ ఎకరానికి 35 నుంచి 40 లక్షల చొప్పున పరిహారం ఇప్పించాలని, భూములను కోల్పోవడం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని అన్నారు. భూమిలో ఉన్న పైప్ లైన్, చెట్లు, ఇతర పరికరాలు, డ్రిప్ సిస్టం వివరాలు సరిగ్గా నమోదు చేసి పరిహారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**
రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,. CCTNS అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లా దారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్లు, పెండింగ్ కేసులు పరిశీ లించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయా లని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వ హణ, సెక్టార్ ఆఫీసర్ల బాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచిం చారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహి స్తున్నారు. పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తు న్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ కేసుల్లోని వాహ నాలను పరిశీలించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.

# మానవత్వం...కనికరించదా...?

## పాపం 80 ఏళ్ల వృద్ధురాలు భద్రమ్మ

## బచ్చలకోయగూడెం ఆదివాసీ (కోయ) నిరుపేద

## ఆసరా పింఛను కోసం పదేళ్లుగా ప్రదక్షిణలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 17**



ఎనిమిది పదుల వయస్సు నిండిన ఓ నిరు పేద కుటుంబం ఆదివాసీ (కోయ) కులానికి చెందిన వయో వృద్ధ రాలు.. బాల్యం నుంచి బతుకు పోరాటంలో అలుపెరగని కష్టజీవి ఆమె. వయస్సు పెరుగుతున్న కొద్దీ శరీర అవయవాలపై కూడా ప్రభావం చూపింది. నిటారుగా నిల్చునేందుకు నడుము వంగిపోయింది. కాళ్ళు, చేతుల నరాల్లోని సత్తువ ఉడికిపోయింది. చర్మం కూడా పందుటాకులా వదలిపోయింది. ఆమె ఇప్పుడు నడవలేని పరిస్థితి. చిన్న ప్లాస్టిక్ బకెట్ సాయంతో ఆమె అటూ, ఇటూ కదులుతూ ఉంటుంది. తోడున్న భర్త ఎప్పుడో చనిపోయాడు. ఆమె సంతానం కూడా కదు పేదరికమే. మండల పరిధిలోని పాపకొల్లు గ్రామపంచాయతీ బచ్చలకోయగూడెం గ్రామానికి చెందిన మడి భద్రమ్మ గురించి ఇప్పుడు మనం చెప్పుకునేది. ఈ నిరుపేదరాలికి పదేళ్ల క్రితం వరకు ప్రభుత్వం ఆసరా పింఛను ఇచ్చేది. గ్రామంలో ఈమె పేరుతో పాటు, అదే వయసున్న ఓ మహిళ కూడా చనిపోవడంతో పెన్షన్ జాబితాలో ఆమె పేరును అధికారులు తొలగించాల్సి వచ్చింది. అప్పటి అధికారులు నిరక్ష ్యమే ఈ భద్రమ్మకు శాపంగా మారింది. చనిపోయిన భద్రమ్మ పేరుతోపాటు పెన్షన్ జాబితా నుంచి ఈమె పేరును కూడా తొలగించారు. అప్పటి నుంచి భద్రమ్మకు పింఛన్ రాకుండా పోయింది. గ్రామపంచాయతీ, మండల కార్యాలయాల చుట్టూ ఆమె కుటుంబ సభ్యులు ఏళ్ల తరబడి ప్రదక్షి ణలు చేశారు. పదేళ్లు గడిచినా కానీ ఇంతవరకు వారికి ఫలితం కనిపించలేదు. చివరకు భద్రమ్మ పింఛన్ కోసం ప్రయత్నం చేయడం కూడా మానేసుకున్నారు. చివరకు వయో వృద్ధురాలు భద్రమ్మ జీవన పరిస్థితి ఇప్పుడు దయనీయంగా మారింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఆసరాలేని బతుకులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పింఛన్ పథకం అర్హులకు అందకుండా పోతుంది అనడానికి ఇదో చక్కటి ఉదాహరణగా మిగులుతోంది. నిబంధనలకు విరుద్ధంగా పెన్షన్ పొందుతున్న వారి పేర్లను జాబితాలో నుంచి తొలగించడానికి అధికార యంత్రాంగం భయపడుతుంటుంది. కానీ అర్హులైన అభాగ్యులకు నిబంధనల ప్రకారం పెన్షన్ అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి మాత్రం యంత్రాంగం వెనుకాడుతోంది. 80 ఏళ్ల వయసున్న నిరుపేద మడి భద్రమ్మకు సాయం చేసేందుకు మానవత్వం కూడా కనికరించకుండా పోతుంది. జిల్లా కలెక్టర్ స్పందించి మడి భద్రమ్మకు ఆసరా పింఛన్ మంజూరు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాదించాలి

## కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త:**
ఈనెల 16న జూనియర్ స్టేట్ లెవెల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ ను ఢిల్లీ పబ్లిక్ స్కూల్, కొల్లూరు, హైదరాబాద్ నందు నిర్వహించడం జరిగింది. ఈ ఛాంపియన్ షిప్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా తరపున పాల్గొని ప్రతిభ కనబరచిన పతకాలు సాధించారు. ఇండియన్ రౌండ్ - బాలురు విభాగంలో కె. రామ్ చరణ్ స్వర్ణ పతకం, ఇండియన్ రౌండ్ - బాలికలు విభాగంలో ఈ. అవంతిక !! కాంస్య పతకం, రికర్వ్ రౌండ్ - బాలికలు విభాగంలో కె. లోహిత శ్రీ వెండి పతకం సాధించారు. వారిని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాదుల సారంగపాణి, జనరల్ సెక్రటరీ పుట్ట శంకరయ్య, డి.వై.యస్.ఓ లు టీ. సునీల్ రెడ్డి, పరందామారెడ్డి ఈ విజయంపై హర్షం వ్యక్తపరిచారు. క్రీడాకారులను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు జరగబోయే జాతీయస్థాయి పోటీలో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షి స్తూ క్రీడాకారులను అభినందించారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారుల తనిఖీ సంబంధిత అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్లు

**ఖమ్మం నవంబర్ 17, ప్రభాత వార్త:**
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మండల ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం చేపట్టిన తనిఖీ సంబంధిత అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సమీక్షి ంచారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. ప్రతి మండల పరిధిలో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షి ంచాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు మండల పరిధిలో కట్టుదిట్టంగా అమలు జరిగేలా మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు.



మండల పరిధిలో ప్రతిపాదించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం అమలు తీరును నిర్దిష్టంగా పరిశీలించాలని అన్నారు. విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ అక్కడ పారిశుధ్య నిర్వహణ, భోజన నాణ్యత, పిల్లలకు అవసరమైన వసతుల కల్పన వంటి అంశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఆటోమొబైల్ సంస్థకి ఎంపికైన "విజయ" విద్యార్థులు...

కొణిజర్ల నవంబర్ 17 (ప్రభాత వార్త):

మండల పరిధిలో గల విజయ ఇంజనీరింగ్ కాలేజ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈసీఈ, ఈఈఈ విభాగాల ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ప్రముఖ అంతర్జాతీయ ఆటోమొబైల్ సంస్థ రెనాల్ట్-నిస్సాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను సోమవారం నిర్వహించడం జరిగింది. పరిశ్రమలలో వేగంగా పెరుగుతున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ప్లేస్ మెంట్ డ్రైవ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.దీనిలోరాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్ఆర్ రౌండ్స్ వంటి వివిధ దశలలో ఎంపిక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి,నలభై (40)మంది విద్యార్థులు రెనాల్ట్-నిస్సాన్ కంపెనీలో ఎంపిక కావడం జరిగిందని. కళాశాల వైస్ ఛైర్‌పర్సన్




పారుపల్లి విజయలక్ష్మి గారు తెలిపి, ఎంపికైన విద్యార్థులను అభినందనాశీస్సులు తెలిపి,ఆఫర్ లెటర్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల వికాసానికి చిరునామాగా విజయకేతనం చెందుతూ,కళాశాల నిబద్ధత కృషికి తోడు విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని వికాసం చెందడం అభినందనీయం అని, విద్యా ప్రమాణాలను ప్రతిబింబించే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు.ఇలాంటి స్ఫూర్తితో విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించి మరిన్ని ఉన్నత స్థాయిలను చేరుకోవాలని ఆమె సూచించారు.అనంతరంకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. చిన్నయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి సంస్థలో కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం చాలా గర్వకారణమని అన్నారు. విద్యార్థుల నైపుణ్యవృద్ధికి విజయ కళాశాల ఎల్లప్పుడూ దృఢ సంకల్పంతో కృషి చేస్తుందని తెలిపారు.,ఈ విజయవంతమైన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను సమర్థవంతంగా నిర్వహించిన విజయ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా తరుణం, వైస్ ఛైర్‌పర్సన్, ప్రిన్సిపాల్ లకు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు శిక్షణ, మార్గదర్శకత, మాక్ ఇంటర్వ్యూలతో ప్లేస్‌మెంట్‌కు సిద్ధం చేసినందుకు ఆమె కృషిని వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్ పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి గారు, ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆయేషా తరుణం, డీన్. డాక్టర్ శ్రీనివాస్ , ఏవో. డాక్టర్ ఫరీద్ బాబా, ఈసీఈ, ఈఈఈ విభాగాల శాఖాధిపతులు, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.

## ఫకీరయ్యకు నివాళులర్పించిన వీరన్న.

కారేపల్లి నవంబర్ 17 (ప్రభాతవార్త).

సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ భీక్య తండ గ్రామానికి చెందిన తోటమల్ల పకీరయ్య సోమవారం మృతి చెందారు. పకీరయ్య అమృతదేహానికి గిరిజన నాయకుడు అజ్మీర వీరన్న పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పకీరయ్య గ్రామంలో చేసిన సేవలను గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో భూక్యా శంకర్, వైద్యుడు చెవుల చందు,భానోత్ లక్ష్మణ్, భూక్యా రాంకి, వాంకుడోత్ బావుసింగ్, గుగులోత్ మాల్సూర్, బాదవత్ దేవీలాల్,వాంకుడోత్ కిషోర్,



## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతాం

### దేశం గర్వపడేలా చేస్తాయి: ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

వైరా టౌన్ నవంబర్ 17 (ప్రభాతవార్త)

వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వైరా నియోజకవర్గ కేంద్రంలో 25 ఎకరాల్లో నిర్మాణం కోసం



కేటాయించి అక్కడ నిర్మాణం కోసం. శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేయుటకు విచ్చేయుచున్నారు. ఆ సభ స్థలాన్ని పరిశీలించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.సమానత్వ విద్య అనే భావన ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యా రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతాయని, తెలంగాణను దేశానికే ఆదర్శంగా మారుస్తుందని ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు. ఈ పాఠశాలల ప్రధాన లక్ష్యం అత్యుత్తమ మేధో వికాసం ద్వారా సమాజానికి అసాధారణమైన మానవ వనరులను సృష్టించడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, టీపీసీసీ కట్ల రంగారావు, పమ్మి అశోక్, దాసరి దానియేలు, బీడీకే రత్నం, ధర్నా రాజశేఖర్, ముళ్లపాటి సీతారాములు, తెళ్ళూరి వీరయ్య, తోటకూర గోపి, చింతనిప్పు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన మల్లి బాబు యాదవ్,సింహాద్రి యాదవ్

కామేపల్లి,నవంబర్ 17 (ప్రభాత వార్త):

ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది.నవీన్ యాదవ్ 42వ, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు కేక్ కట్ చేయడం జరిగింది.యాదవులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ సంబరాల జరుపుకున్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించడం జరిగిన రోజు నుండి రాష్ట్రంలోని యాదవులంతా నవీన్ యాదవ్ గెలుపుని కోరుకున్నారని, దానికి తగ్గట్టుగా జూబ్లీహిల్స్ లో రాజకీయాలు వర్గాల కతీతంగా ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని, ఉప ఎన్నికల ఫలితాలు వెలువడగానే రాష్ట్రమంతటా సంబరాలు జరుపుకోవడం జరిగిందని, జూబ్లీహిల్స్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో యాదవుల సమస్యల ను శాసనసభలో ప్రస్తావించడానికి గాను తప్పకుండా రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రివర్గంలో అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరెన్నో పుట్టినరోజులు నవీన్ యాదవ్ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ మహిళా ప్రధాన కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి గారు, జోనబోయిన పాపయ్య తోడేటి లింగరాజు, సత్తి వెంకన్న, వాక దాని కోటేశ్వరరావు,పొదిల భూపతి యాదవ్, బట్ట కోటేశ్వరరావు,దొంతబోయిన



రాంబాబు, దొంత బోయిన ఉపేందర్, కన్నెబోయిన రవి యాదవ్,వడకళ్ల ప్రవీణ్, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్ర బాబు, బి. నాగరాజు, బత్తుల వీరబాబు, కోడి కిరణ్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కు రైతులంతా హాజరుకండి కామేపల్లి ఏవో బి.తారా దేవి

కామేపల్లి,నవంబర్ 17 (ప్రభాతవార్త :

కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, పాత లింగాల,కొమ్మినేపల్లి రైతు వేదికల లో మంగళవారం ఉదయం 9 గంటలకు రైతు నేస్తం వీడియో



కాన్ఫరెన్స్ నిర్వహిస్తు న్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య తారా దేవి సోమవారం తెలిపారు. యాసంగి పంట కాలానికి దుక్కి దున్న కుండానే మొక్కజొన్న సాగు,నేరుగా వెదజల్లే పద్ధతిలో వరి సాగు, మిరప పంటలో చీడపీడలు వాటి నివారణ చర్యలు పై కాన్ఫరెన్స్ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.శాస్త్రవేత్తలు రైతులకు పలు సలహాలు,సూచనలు అందించడం తోపాటు రైతుల అనుభవాలపై అభిప్రా యాలను స్వీకరిస్తారని తెలిపారు.మండ ల పరిధిలోని రైతులు సకాలంలో ఈ కాన్ఫరెన్స్ కు హాజరుకావాలని కోరారు. సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు బి.జగదీశ్వర్,పి.వేదిత,జి.ఉషా తదితరు లు పాల్గొన్నారు.

## బాలల పోషకారోగ్య పరిరక్షనే.. హక్కులు అమలు..

### సీడీపీఓ కమల ప్రియ

కొణిజర్ల నవంబర్ 17 (ప్రభాత వార్త):

బాలల ఆరోగ్య పరిరక్షణతోనే వారి హక్కులు అమలు జరిపి ముందడుగు వేసినట్లు అని స్థానిక కొణిజర్ల మండల సీడీపీఓ కమల ప్రియ అన్నారు.బాలల హక్కుల వారోత్సవాలు సందర్భంగా 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను ఆయా అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నారు.కాగా 14వ తేదీన పిల్లలతో స్లోగన్స్, చెప్పించడం, 15వ తేదీ మంచి స్పర్శ చెడు స్పర్శ గురించి అవగాహన చెప్పడం, 17వ తేదీ వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారము, 18వ తేదీ ఆరోగ్య



సంరక్షణ పరిసరాల పరిశుభ్రత, 19వ తేదీ బాలల హక్కుల గురించి, 20వ తేదీ బాల వాక్కు, ఇలా పలు రకాల కార్యక్రమాలను తల్లులు, పిల్లలు, గ్రామంలోని సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం పెద్దగోపతి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో బాలల హక్కుల వారోత్సవాలు సమావేశము జరుతున్న సందర్భంగా స్థానిక సీడీపీఓ కమల ప్రియ హాజరై పారిశీలించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ గావించాలంటే వారికి మొదట మెరుగైన ఆరోగ్యం కోసం సరైన పోషకహారం అందించి, ఆరోగ్య రక్షణకు పాటుపడవలసిన భాధ్యత అంగన్వాడీలపై ఉందని, అదిశగా మెరుగైన అడుగులు వేసి ఆరోగ్య భారత్ నిర్మాణంకి కృషి చేయాలని కోరి, బాలలు జీవించే హక్కు, భాగస్వామి హక్కులు, అభివృద్ధి చెందే హక్కుల గురించి వివరించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ డి రాజ్యలక్ష్మి గారు, అంగన్వాడీ టీచర్స్, తల్లులు, స్కూల్ టీచర్, వి.జమున పి.హెచ్.ఎన్ ,ఆశ, ఏ.యన్.యమ్, పాల్గొన్నారు.



## తెరుచుకున్న శ్రీ శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయం

### 41రోజుల పాటు మండల పూజ కార్యక్రమం. ప్రధాన అర్చకుడు కందరారు మహేశ్ సమక్షంలో తెరిచుకున్న శబరిమలై ఆలయ తలుపులు

*ఏన్కూరు,నవంబర్ 17, ప్రభాతవార్త :*

కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయం ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు ప్రధాన అర్చకుడు కందరారు మహేశ్ సమక్షంలో ఆల య తలుపులను తెరిచారు.మకర విళక్కు సీజన్లో మండల పూజ కోసం నవంబర్ 16వ తేదీన అయ్యప్పస్వామి ఆలయం తెరిచారు.ఈ క్రమంలో భక్తుల భద్రత..సౌక ర్యాల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సోమవారం నుంచి భక్తులకు అనుమతి.. శ్రీ



శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి ఆదివారం సాయంత్రం ప్రారంభ పూజను నిర్వహించారు.ఆచారబద్ధంగా పూజ ప్రా రంభమైన తర్వాత శ్రీకోవిల్ (గర్భగుడి) నుంచి తీసుకువచ్చిన జ్వాలను ఉపయో గించి పవిత్రమైన18 మెట్లు పదునెట్టాంబడి వద్ద అధి (పవిత్ర మంట)ను వెలిగించా రు.6:30 గంటలకు అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన పూజారి ఆలయంలో అయ్య ప్ప స్వామికి అభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఆదివారమే అయ్యప్ప స్వామి ఆ లయాన్ని తెరిచినప్పటికీ వృశ్చిక మాసాన్ని పురస్కరించుకుని. .సోమవారం తెల్ల వా రుజామున 3:00 గంటలకు అధికారిక ఆచారాలు..కొత్త పూజారులు తలుపులు తె రవడంతో తీర్థయాత్ర సీజన్ మొదలవుతుంది.అప్పటినుంచి నుంచి భక్తులను అ య్యప్ప స్వామి దర్శనం కోసం అనుమతిస్తారు. కేరళలోని శబరి కొండ స్వామియే శరణం అయ్యప్ప నామముతో మారు మ్రోగుతుంది.నవంబర్ 16వ తేదీన ప్రారంభ మైన మండల పూజ సీజన్ 41రోజుల పాటు పూజ..డిసెంబర్ 27వ తేదీన సన్ని ధానంలో జరిగే ప్రత్యేక పూజతో ముగుస్తుంది.అదే రోజు రాత్రి 10:00 గంటలకు స్వామి వారి ఆలయాన్ని మూసేస్తారు.మళ్లీ డిసెంబర్ 30వ తేదీన మకర విళక్కు కో సం అయ్యప్ప స్వామి ఆలయాన్ని తెరుస్తారు.2026 జనవరి 14న మకర జ్యోతి ద ర్శనం ఉంటుంది.అదే నెల 20వ తేదీన ఆలయాన్ని మూసివేస్తారు.

## గోల్డ్ మెడల్ విద్యార్థినిని అభినందించిన ప్రిన్సిపాల్

*కారేపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్19 నెట్ బాల్ రాష్ట్రస్థాయిలో పోటీలో విజేతలు నిలిచిన ఖమ్మం జిల్లా జట్టు లో సింగరేణి మండలం ఆదర్శ పాఠశాలకు చెందిన ప్రవల్లిక గోల్డ్ మెడల్ సాధించడంతో కళాశాల ప్రిన్సిపాల్ ఇలియాట్ ప్రేమ్ కుమార్ అధ్యాపక సిబ్బంది సోమవారం అభినందించారు. ఆదర్శ పాఠశాలలకు సంబంధించి ఇటీవలస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ఆఫ్ ఇండియా (ఎస్ జీఎఫ్ఎ) ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరు ఆదర్శ పాఠశాలలో అండర్ 19 రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలు నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లా జట్టు విజేతలుగా నిలిచారు. అయితే సింగరేణి మండలానికి చెందిన ఆదర్శ పాఠశాల విద్యార్థిని పదవ తరగతి చదువుతున్న ప్రవల్లిక ఖమ్మం జిల్లా టీం లో ఆడారు. విద్యార్థినికి గోల్డ్ మెడల్ రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ సిబ్బంది అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షి ంచారు.




## హామీల అమలులో పాలకుల విఫలంనష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి సీపీఐ(ఎం)

*కారేపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*

ఎన్నికలలో గట్టెక్కటానికి ఇచ్చిన హామీలు అమలు చేయటంలో పాలకులు విఫలమైనారని సీపీఐ(ఎం) జిల్లాకార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు లు విమర్శించారు. కారేపల్లి మండలకమిటీ సమావేశం ఇస్మాయిల్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు .ఈసమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలుకు నోచుకోలేదని, కొన్ని హామీలు పాక్షి కంగా అమలు చేసి పూర్తి అమలు చేసినట్లు ప్రకటించుకుంటున్నారన్నారు. రైతు రుణమాఫీ మధ్యలోనే




ఆగిందని, రబీ సీజన్ బోనస్ వేయలేదని, రైతు భరోసా ను ప్రభుత్వం భారంగా భావిస్తుందన్నారు. తుఫాన్తో చేతికి వచ్చిన పంటలు తుడిచిపెట్టుక పోయాయని, పత్తి రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడన్నారు. పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవల్సి న కేంద్ర, రాష్ట్రాలు ఆ దిశగా చర్యలు చేపట్టక పోవటంతో విచారకమన్నారు. కేంద్రలోని మోడీ ప్రభుత్వం ప్రజలను మతం మత్తులో ఉంచి ఉద్రిక్తలతో అధికారం కాపాడుకుంటుందన్నారు. ఉద్రిక్తల మధ్య బీజేపీ తన కార్పొరేట్ శక్తులకు ప్రజల ఆస్తులను కట్టపెడుతుందన్నారు. దేశంలో ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయని, ఎన్నికల కమీషన్ కేంద్ర ప్రభుత్వ కీలుబమ్మగా మారిపోయిందని విమర్శించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో ఎన్నికలు బ్యాలెట్ ద్వారా నడుస్తుండగా భారతదేశంలో ఆనేక అరోపణలు వస్తున్న ఈవీఎంలతోనే నిర్వహిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను ౭చెతన్యం చేసి పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, కే.ఉమావతి,అజ్మీర శోభన్బాబు, కేసగాని ఉపేందర్, పండగ కొండయ్య, లక్ష్మన్, తేజావత్ చందర్, కొండల్రావు,కరపటి సీతారాములు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం సిద్ధి ఆశ్రమంలో వైభవంగా శ్రీ లక్ష్మీ సుదర్శన హోమం.

*ఏన్కూరు, నవంబర్ 17, ప్రభాతవార్త :*

పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని రేపల్లెవా డ..నాచారం గ్రామాల మధ్య వీరభద్రుని స్వామి గుట్టపై వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వా మి..పద్మావతి అమ్మ వార్ల దేవాలయం ప్రాంగణంలోని సిద్ధి ఆశ్రమంలో శ్రీ లక్షి ్మ సుద ర్శన హోమం పూ జా కార్యక్రమం వైభవంగా జరిగింది.శ్రీ భగవాన్ విశ్వేశ్వరయ్య మ రియు విశ్వవిఖ్యా త యోగా బ్రహ్మ..పరమ పూజ ఋషి..ప్రభాకర్ గురువుల దివ్య ఆశీస్సులతో సిద్ధి ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కలకం హరి ప్రవీణ్ శర్మ ఆధ్వర్యం లో శ్రీ లక్షి ్మ సుదర్శన హోమం కనుల పండవగా జరిగింది.జూలూరుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లేళ్ల వెంకట్ రెడ్డి దంపతులు సామూహిక ముగా శ్రీలక్షి ్మ సుదర్శన హోమం పూజలో పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహిం చారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యోగా గురువులు ప్రేమ్ నిరంతర్ మల్లేష్ గురూజీ,నాచారం గ్రామస్తులు,వివిధ ప్రాం తాల భక్తులు పాల్గొన్నారు.




## ఏసుక్రీస్తు అందరి రక్షకుడురమేష్ బాబు

*కారేపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*

ఏసుక్రీస్తు కొందరికే కాదు అందరికీ రక్షకుడని పాస్టర్ రమేష్ బాబు అన్నారు.సింగరేణి మండల పాస్టర్స్ ఫెలోషిప్ గేట్ కారేపల్లి గ్రామంలో పాస్టర్ త్యాగరాజు ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఏసీ చల్లగండ్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఏసు క్రీస్తు కొందరికే కాదు అందరికీ రక్షకుడన్నారు. సర్వసృష్టికి సువార్తను అందించడమే మన బాధ్యత అని, ఏసు ప్రేమ స్వరూపి అని మనకోసమే మరణించాడన్నారు. మన కోసం మతాలను సష్టించేందుకు రాలేదన్నారు. ఆయనపైవిశ్వాసం వుంచితే నిత్య జీవం ఇస్తాడని చెప్పారు. సాధారణంగా క్రైస్తవులు భయంతో వుంటారని, ప్రేమతో వుండటం లేదన్నారు. దేవుడు గురించి తెలిసిన వారికి భయం వుండదన్నారు. లోకాన్ని రక్షి ంచడానికే ఏసు ప్రభువు



భూమి మీదకు వచ్చారన్నారు ప్రతి ఒక్కరూ ఏసు మార్గంలో నడుచుకోవాలన్నారు.అందరూ ఐకమత్యం కలిగి అనేకులకు మాదిరికారముగా ఉండాలని లేనివారికి సహాయ సహకారాలు చేయాలన్నారు. మనమందరము ప్రేమ చూపించాలని దేశ ప్రజలందరి కొరకు మనము ప్రార్థనలు చేయాలన్నారు. దేశం క్షేమంగా ఉన్నప్పుడే మనము క్షేమంగా ఉంటాం అది మన అందరి హక్కు వచ్చే క్రిస్టమస్ సందర్భంగా పేదలను ఆదరించే రీతిగా మన సేవకులు ఉండాలి సేవా అంటేనే చాలా కష్టమైనది అన్ని తట్టుకొని చేసిన వారే నిజమైన సేవ అన్నారు ఖమ్మం జిల్లాలో ఒక అద్భుతమైన మీటింగు జరగబోవుచున్నది దానికి మీరందరూ ఆహ్వానితులు అలాగే డోర్నకల్ ప్రాంతంలో జరుగుచున్న సమావేశం ఈ నెల 18, 19 ,20 తారీకులలో డాక్టర్ రెవరెండ్ కొరియన్ జీవనది గ్రేస్ కొరియన్ అమ్మ జడ్సన్ కొరియన్ ముఖ్య అతిథులుగా వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిసిసి రాష్ట్ర నాయకులు జాయింట్ సెక్రెటరీ తన్నీరు మధుసూదన్ రావు మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ జాయింట్ సెక్రెటరీ విలియం కేరి గౌరవ అధ్యక్షులు పాల్ రాజుగౌరవ సలహాదారి బాబురావు మోషే జయరాజు ఉపేందర్ జాషువా లాజరస్ రాజు సుదర్శన్ ప్రసాద్ సామెల్ పిన్నితదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ రంగాన్ని దివాలా చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం

### సిపిఎం వైరా మండల కమిటీ సమావేశంలోభూక్యా వీరభద్రం విమర్శ

*వైరా టౌన్ నవంబర్ 17 (ప్రభాతవార్త)*

దేశంలో వ్యవసాయ రంగం దివాలా తీసి కార్పొరేట్ వ్యవసాయాన్ని బలపరచడం కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. అమెరికా ట్రంప్ ఒత్తిడికి లొంగి విదేశాల నుంచి, పత్తి, మొక్కజొన్న, రొయ్యలు, తదితర పంటలను దిగుమతి చేసుకొని దేశంలో రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తుందని విమర్శించారు. భౌళ జాతి కంపెనీలకు అనుకూల విధానాలతో దేశంలో వ్యవసాయ రంగం పూర్తిగా దివాలా తీసే విధంగా కేంద్రం కృషి చేయటాన్ని వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని వ్యవసాయ రంగానికి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తూ రైతులకు అండగా నిలబడాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు , సమావేశం వైరా బోడెపూడి భవన్ లో డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు అధ్యక్షత వహించారు, సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, బాజోజి రమణ, మేడ శారద, బాణాల వెంకట్రావమ్మ, సుబ్బారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

